## వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

7లో...




# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 7,ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


# ఒంటరి పోరుకు సిద్ధమవుతున్న.. రాజకీయ పక్షాలు

- గట్టి పోటీ ఇచ్చేందుకు కార్యాచరణ
- బీసీలకు ప్రాధాన్యత కల్పించేందుకు కాంగ్రెస్ నిర్ణయం
- ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడతామంటున్న ప్రతిపక్షాలు
- హామీల అమలు కాంగ్రెస్ గెలుపుకు బాటలు వేస్తాయంటున్నా పార్టీ శ్రేణులు




2లో..

### గ్రామ పంచాయతీల ఏకగ్రీవం పై కాంగ్రెస్ ఫోకస్

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని భావించిన వివిధ పార్టీల శ్రేణులు వ్యూహాలను సిద్ధం చేసుకున్నారు. పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్న తరుణంలో ముందుగా ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్ మంత్రులు పేర్కొనడంతో ఒక్కసారిగా వివిధ పార్టీల శ్రేణుల్లో ఆందోళన ప్రారంభమైంది. తిరిగి తమ కార్యాచరణను మార్పు చేసుకుని అందుకు అనుగుణంగా పావులు కదుపుతున్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను వివిధ పార్టీల నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఆదిపత్యాన్ని చాటుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఎలాగైనా సరే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు గెలుచుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. నోటిఫికేషన్ వెలువడగానే కథనరంగంలోకి దూకేందుకు సిద్ధంగా ఉన్నారు. రిజర్వేషన్ల ప్రక్రియ తేలాల్సి ఉంది.



# ఆగిన నీరు అన్నదాతకు కన్నీరు

2లో..

- చిరుపొట్ట దశలోనే బీటలు బారుతున్న పొలాలు
- పాతాళానికి పడిపోయిన పానీయాలు
- బావురమంటున్న రైతులు

భువనగిరి, ప్రభాతవార్త :

పొలాలకు సాగునీరు అందక రైతులకు కంటి మీద కునుకు కరువైంది. బిక్కేరువాగులో ప్రవశించే సాగునీటి వనరులను ఆధారపడి గుండాల, మోత్కూరు, ఆత్మకూరు, అడ్డగూడూరు, పరిసర వ్యవసాయ రైతాంగం సేద్యానికి శ్రీకారం చుట్టారు. ఇటీవల గందమళ్ళ చెరువు నుంచి సాగునీటి వనరులను బిక్కేరు వాగులో కలపడంతో కొండంత ఆశతో కర్షకులు సేద్యాన్ని ముమ్మరం చేశారు.





# సొంతూరు కదిలిపోయే పొరుగురులో గూడు కరువాయే

### ...చర్లగూడెం ప్రాజెక్టు ముంపు గ్రామం నర్సిరెడ్డిగూడ బాధితుల ఆక్రందనలు

మర్రిగూడ, 6ఫిబ్రవరి, ప్రభాతవార్త:

తరతరాలుగా గ్రామాన్ని నమ్ముకొని జీవిస్తున్న తమ బతుకులు చర్లగూడ ప్రాజెక్టు నిర్మాణం కాలగర్భంలో కలిసిపోయాయని, భూములు, ఇండ్లు చెదిరిపోయాయని నర్సి రెడ్డిగూడెం గ్రామస్తులు లబోదిబోమంటున్నారు. తాతల ఆస్థిని నమ్ముకుని బ్రతికిన రైతు బిడ్డలమని విలవిలాడారు. ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమై 10 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటివరకు తమకు పూర్తి స్థాయిలో నష్టపరిహారంగాని, ప్లాట్లుగాని ,సొంత ఇల్లు నిర్మించడానికిగాని అధికారులు ముందుకు రాకపోవడం దురదృష్టకరమని గగ్గోలు పెడుతున్నారు.

2 లో..



# ఉదయం ఐదు గంటలకే

### విద్యార్థి డోర్ తట్టిన తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి



వలిగొండ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉదయం 5:30 గంటలకు వేకప్ కాల్ చేసి డోర్ తట్టి నిద్రలేపిన తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు పదవ తరగతిలో రాష్ట్రస్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సదుద్దేశంతో ఉపాధ్యాయులను

2లో...



# ఒంటరి పోరుకు సిద్ధమవుతున్న..రాజకీయపక్షాలు

**మెదటి పేజి తరువాయి** కాగా జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన పార్టీలు ఒంటరి పోరాటం చేసేందుకు సిద్ధమవుతున్నాయి. అధికార కాంగ్రెస్ మంచి ధీమాతో ఉంది. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసినందున స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమను ఆదరిస్తారని ధీమాతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, మహాలక్ష్మి, గృహ జ్యోతి పథకాలను అమలు చేయడంతో పాటు కుల గణన, ఎస్సీ వర్గీకరణ ఆమోదం తదితర పథకాలను అమలు చేస్తున్న ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తారని కాంగ్రెస్ భావిస్తుంది. తమ పార్టీ అభ్యర్థుల గెలుపును ప్రజలు గెలిపించి తీరుతారని గట్టి నమ్మకంతో కాంగ్రెస్ ఉంది. ఇప్పటికీ పథకాల అమలు కొనసాగుతూనే ఉంది. కాంగ్రెస్ మాత్రం ఒంటరిగానే పోటీ చేసేందుకు సిద్ధమైంది. గ్రామాల్లో గ్రౌండ్ ఏర్పాటు చేసుకుంటున్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా తప్పని పరిస్థితుల్లో వామపక్ష పార్టీలతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకునే అవకాశం లేకపోలేదు. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున ఎక్కడ రాజీ పడాల్సిన అవసరం లేదని ధీమాలో కాంగ్రెస్ ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 శాసనసభ నియోజకవర్గాలు రెండు పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇద్దరు ఎంపీలు 11 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకి చెందినవారు. అన్నిచోట్ల కాంగ్రెస్ బలంగానే ఉంది. అంతేకాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి లబ్ధి పొందే దిశగా ప్రణాళికను రూపొందించుకున్నారు. ఈ మేరకు హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలతో ఏర్పాటుచేసిన సమావేశంలో పలు సూచనలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యంగా పనిచేసే పార్టీ ఆధిక్యతను చాటాలని సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఎక్కువ స్థానాల్లో ఏకగ్రీవం అయ్యేలా చూడాలని ఆయన ఎమ్మెల్యేలకు సూచించారు . ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఆయా నియోజకవర్గాల్లో అందరిని కలుపుకుపోతూ గెలుపు పై ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నందున ప్రజలకు వివరించాలని కోరారు. సమన్వయంతో పనిచేస్తూ స్థానిక సమరంలో కాంగ్రెస్ జెండా ఎగిరేలా చూడాలన్నారు. సిపిఎం కూడా స్థానిక ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయనుంది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఒంటరి పోరు విషయమై స్పష్టత ఇచ్చారు. వామపక్షాలు బలంగా ఉన్నచోట పరస్పర సహకారంతో ముందుకు వెళ్తామని జాన్ వెస్లీ స్పష్టం చేశారు. దీంతో సిపిఎం కూడా స్థానిక సమరంలో ఒంటరిగానే బరిలోకి దిగనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలు నియోజకవర్గాల్లో వామపక్షాలు బలంగానే ఉన్నాయి. కోదాడ, మిర్యాలగూడ, నకిరేకల్, నల్గొండ, దేవరకొండ, మునుగోడు తదితర ప్రాంతాల్లో వామపక్షాలు గట్టిగానే ఉన్నాయి. ఈ క్రమంలో ఒంటరి పోరు చేయడంతో పాటు కాంగ్రెస్ వైఫల్యాలను స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు వివరించి లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తుంది. అభ్యర్థుల గెలుపు ఓటములను శాసించే ఓట్లు వామపక్షాలకు ఉన్నాయని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి పోరాడుతాం అంటున్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో వామపక్ష వేదిక ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కాగా టిఆర్ఎస్ కూడా ఒంటరిగానే పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అధికారం కోల్పోయిన తర్వాత భారత రాష్ట్ర సమితి గ్రామాల్లో కొంతమేరకు ప్రభావం తగ్గింది. భారత రాష్ట్ర సమితి నాయకులు ఎక్కువ శాతం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ క్రమంలో బి ఆర్ ఎస్ కు మద్దతు తెలిపేందుకు జతకట్టేందుకు ఏ పార్టీ ముందుకు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. రాజకీయ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ వైఫల్యాలపై బి ఆర్ ఎస్ పోరాటం సాగిస్తుంది. గ్రామాల్లో పోటీ చేసేందుకు టిఆర్ఎస్ కు అభ్యర్థులు ఉన్నప్పటికీ బలమైన పోటీ ఇస్తారా అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సూర్యాపేట నియోజకవర్గంలో మాత్రమే ఆ పార్టీ ఎమ్మెల్యే గెలిచారు. మిగిలిన 11 నియోజకవర్గాలలో కాంగ్రెస్ బలంగా ఉంది. ఇప్పటికే భారత రాష్ట్ర సమితి అగ్ర నాయకత్వం కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శల వర్షం కురిపిస్తుంది. 6 గ్యారంటీలు, కుల గణన, ఎస్సీ వర్గీకరణ తదితర అంశాల విషయంలో టిఆర్ఎస్ అడ్డంగా మాట్లాడుతున్న సంగతి తెలిసిన విషయమే. ఏ మేరకు స్థానిక సమరంలో కాంగ్రెస్ను భారత రాష్ట్ర సమితి ఢీకొడుతుందో వేచి చూడాల్సిందే. మరో జాతీయ పార్టీ భారతీయ జనతా పార్టీ సైతం ఒంటరిగా పోటీకి సిద్ధమవుతుంది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి బిజెపి ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. నల్గొండ జిల్లాలో బిజెపికి ఒక ఎమ్మెల్యే కూడా లేరు. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ ప్రభావం అంతంత మాత్రం గానే ఉంది. పట్టణాల్లో కొంతమేరకు బలపడింది. కోదాడ, సూర్యాపేట, నల్లగొండ, మిర్యాలగూడ, హుజూర్నగర్ తదితర నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ కొంతమేరకు బలంగా ఉన్నప్పటికీ సదర్ పట్టణాలు మున్సిపాలిటీలుగా ఉన్నాయి. గ్రామాల్లో పార్టీ ఇప్పుడిప్పుడే పుంజుకుంటుంది. స్థానిక సమరంలో ఒంటరిగానే పోటీ చేసి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి లబ్ధి పొందేందుకు బిజెపి సిద్ధమైంది. గ్రామ గ్రామాన, మండలాల్లో బిజెపి కమిటీలను ఎన్నిక చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలోనే కమిటీలను ఎన్నిక చేసి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో ఆధిక్యతను చాటుకునేందుకు ప్రణాళికతో బిజెపి శ్రేణులు ముందుకు వెళ్తున్నారు. పార్టీ పరమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై అవగాహన కల్పిస్తున్నారు. బిజెపి కూడా ఒంటరిగా పోటీ చేయడంతో పాటు ప్రధాన పార్టీ అయినా కాంగ్రెస్ను ఢీకొట్టేందుకు అన్ని రకాల చర్యలను తీసుకుంటుంది. కాంగ్రెస్ 4 ప్రతిష్టాత్మక పథకాల అమలు పైలెట్ గ్రామాలకు అమలు చేసిందంటూ ప్రజలకు వివరించేందుకు బిజెపి సిద్ధమయింది. పథకాలు పైలెట్ ప్రాజెక్టు గ్రామాలకు మాత్రమే అందుతాయని మిగిలిన గ్రామాలకు ఇప్పట్లో చేరడం కష్టమని ప్రజలకు వివరించేందుకు చైతన్యపరిచేందుకు ప్రయత్నిస్తుంది. బిజెపి ప్రయత్నాలు ఏ మేరకు కలుస్తాయో వేచి చూడాలి. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు ఒంటరిగానే బరిలోకి దిగనున్నాయి.

# ఆగిన నీరు ... అన్నదాతకు కన్నీరు

*భువనగిరి, ప్రభాతవార్త :*

**మెదటి పేజి తరువాయి** ఇటీవల ప్రభుత్వ విఫ్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పట్టుబట్టి ఇరిగేషన్ శాఖ మంత్రి తోడ్పాటుతో బిక్కేరు వాగులో త్రాగునీటిని వదిలేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించడంతో ఆలేరు నియోజకవర్గంలోని అన్నదాతల్లో కొంత హర్షారేకాలు వ్యక్తం అయ్యాయి. వదిలిన నీళ్ళు తుర్కపల్లి, ఆలేరు మండలాల పరిధిలోని గ్రామాల మధ్యలో నుంచి బిక్కేరువాగును ప్రవహించుకుంటూ గుండాల మండలం అంబాల గ్రామ రెవెన్యూ శివారులోకి వెళ్ళింది. దీంతో సమీప గ్రామాల్లోని రైతులకు సాగునీటి సమస్య కొంత తీరినట్టు అయ్యింది. కాగా ... ఇదే మండలంలోని బంధాల, పెద్దపడిశాల, వస్తాకొండూర్, బండకొత్తపల్లి, గ్రామాలతో పాటు మోత్కూరు, అడ్డగూడూరు మండలాల పరిధిలోని అనేక గ్రామాల రైతులు బిక్కేరువాగులో ప్రవహించే గంధమళ్ళ చెరువు సాగునీటి వనరులపైనే గంపెడాశలు పెట్టుకున్నారు. అర్థాంతరంగా నీటి విడుదల ఆగిపోవడంతో చిరుపొట్ట దశకు వచ్చిన పంటలను కాపాడుకోవడానికి భగీరథ ప్రయత్నాలు కర్షకులు చేస్తున్న కనికరించే నాధుడే కరువయ్యారు. బిక్కేరువాగులోని భూగర్భజలాలు పాతాళానికి పడిపోవడంతో బావిలో వేసుకున్న ఫిల్టర్ బోర్లు వట్టిపోతున్నాయి. గత్యంతరం లేక పొట్ట దశకు వచ్చిన పంట చేన్‌లను కాపాడుకోవడానికి దొరికిన చోటెల్లా అప్పు,సప్పులు చేసి ఫిల్టర్ బోర్లు వేస్తున్నా గంగమ్మ తల్లి పైకి రావడం లేదు. పచ్చని పంట పొలాలు బీటలు పారి గుండెలు బాధుకుంటున్న నీటిని విడుదల చేయడంలో ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగం దుమ్మెత్తి పోస్తుంది. అంబాల వరకు వచ్చి ఆగిపోయిన గంధమల్ల చెరువు నీటిని కిందకు వదలకపోతే ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగం ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలను నిర్వహించడానికి సమాయత్తం అవుతున్నారు. చేతులు కాలినంక ఆకులు పట్టుకున్నారన్న చందనంగా పంటలు ఎండిపోయిన తరువాత సాగునీరు విడుదల చేసిన నిష్ప్రయోజనమే. ఇప్పటికైనా కన్నీళ్ళ పర్యంతం నడుమ కొట్టుమిట్టాడుతున్న కర్షకులు సాగునీటి వనరులను విడుదల చేసి నీళ్ళు లేక నోర్లు తెరుస్తున్న పచ్చటిపైర్లను కాపాడేందుకు ఏ మేరకు చొరవ తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# ఉదయం ఐదున్నర గంటలకే విద్యార్థి డోర్ తట్టిన తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి

*వలిగొండ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:*

**మెదటి పేజి తరువాయి**

విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసి, వేకువ జామునే విద్యార్థులను నిద్రలేపి చదువుకునేందుకు ప్రోత్సహించాలనే నేను తీసుకోవడం జరిగిందని, అందుకోసం పట్టణంలోని మల్లె పల్లి లో ఎర్ర ఉపేందర్, ఉమా శంకర్ నిద్రలేపి ప్రోత్సహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ గోపి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నివారణకు కృషిచేయాలి

## -డియంహెచ్‌వో మురళిధర్

*మహబూబాబాద్,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:*

జిల్లాలో క్షయవ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిధర్ అన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉంటే తెమడ పరీక్ష చేయించాలని, ప్రతి నెల స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేసి క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించాలన్నారు. క్షయ వ్యాధి ఉన్న వారు ఆరు నెలలు మందులు వాడితే వ్యాధి నయం అవుతుందని, వ్యాధి గ్రస్థులకు పౌష్టికాహారం కోసం ప్రతి నెల రూ.500అందజేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా పుట్టిన ప్రతి బిడ్డకు బిసిజి వ్యాక్సిన్ టీకా వేయించాలని, ఆశా కార్యకర్తలు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ విజయ్‌కుమార్, డాక్టర్ శ్రావణ్‌కుమార్, కె.వి రాజు, హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ఈవో రామకృష్ణ, నీలిమశ్వేత, అశోక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# సొంతూరు కదిలిపోయే... పొరుగూరు గూడు కరువాయే...

*మర్రిగూడ,6ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

**మెదటి పేజి తరువాయి** .తమ ఇంటిలో రాత్రిపూట నిద్రించలేక, పగటిపూట సొంత పనులు చేసుకోలేని దుస్థితి ఏర్పడిందని గ్రామస్తులు వాపోతున్నారు. దుమ్ము ధూళి వాహనాల శబ్దాలతో కాలుష్యవాతావరణంలో బ్రతికీడుస్తున్నామని మహిళలు కంటనీరు పెడుతున్నారు.ప్లాట్లు అందరికీ అందజేస్తామని ఇప్పటివరకు కూడా తగిన అధికారిక పత్రాలతో బాధితులకు ఇవ్వలేదని తెలిపారు.లాటరీ పద్ధతిలో గ్రామానికి మంజూరైన 289లో 257 మందికి ప్లాట్లను ఎంపిక చేసినట్లు తెలిపి,మరో 32 మందికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యంవహిస్తున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.కనీసం అధికారిక ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోగా,ఇప్పటివరకు జిల్లా అధికారులుగాని,ప్రాజెక్టు సంబందింత అధికారులు ,రెవెన్యూ అధికారులు తమపై నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని కన్నీరుమున్నీరుగా విలపించారు. గురువారంనాడు నర్సిరెడ్డిగూడెం గ్రామస్తులు ఖాళీ చేస్తూ వాహనాలలో సొంతూరు విడిచిపెట్టి ,పొరుగూరు వెళ్లేందుకు మనసు సహకరించక ఒకరినొకరు విలపించారు.తాము ప్లాట్‌గానీ,ఇల్లుగానీ పూర్తిస్థాయిలో నష్ట పరిహారం చెల్లించకుండా ఖాళీ చేయాల్సిందిగా అధికారులు ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆరోపిస్తూ నర్సిరెడ్డిగూడ గ్రామస్తులు గండు రజిత,పద్మ,మమత,మాధవని నరసింహ,శివ,రాఘవేందర్,పూజ,శివ,జగన్,గణేష్,రాజు,వెంకటమ్మ,వెంకటయ్య,తదితరులు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ధర్మ చిట్టీలు వేశారు..ప్లాట్లు చూపించలేదు:

చింతపల్లి మండల కేంద్రం సాయిబాబా గుడివెనకాల గ్రామస్తులకు ప్లాట్లు ఇస్తామంటూ సాయిబాబా గుడి వెనకాల గ్రామస్తులకు ధర్మచిట్టీలు వేసి,ప్లాట్లు మాత్రం చూపించలేదు. నామమాత్రంగా గ్రామస్తులను నమ్మబలుకుతూ మోసం చేస్తున్న అధికారులు ఇప్పటివరకు తమ ఆంక్రంధనలపై స్పందించకపోవడం బాధాకరంగా ఉందని పలువురు గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.గత రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు స్తంభాలు విరిగి కూలిపోయి రాత్రివేళల్లో కరెంటు లేకపోవడంతో అడవిలో బిక్కుమంటూ కొన్నిగంటలపాటు తాము చిన్నపిల్లలతో బిక్కుమంటూ భయాంధోళనకు గురయ్యామని మహిళలు,వృధ్ధులు వాపోయారు.

ప్రాజెక్టు అధికారి ఈఈ.రాములు వివరణ:

ఈ విషయంపై ప్రాజెక్టు అధికారి ఈఈ.రాములును వివరణ కోరగా,చర్లగూడెం ప్రాజెక్టు ముంపుకు గురైన ప్రతి బాధితుడికి ప్రభుత్వం తరుపున నష్ట పరిహారంగానీ,ప్లాట్లను అందించడంలోగానీ ఎలాంటి పరిస్థితుల్లో ఆగేదిలేదు.అన్ని గ్రామాల ప్రతి ఒక్కరికీ పూర్తి స్థాయిలో అందజేసేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని తెలిపారు.అదేవిదంగా బాధితులు అధికారులనుండి ఎలాంటి అపోహలకు గురి కాకుండా ,లబ్దిదారుల కోరికమేరకే ఖాళీ చేసేందుకు ప్రభుత్వం తరుపున సంబందిత అధికారుల పూర్తి స్థాయిలో మద్దతు ఉంటుందని,2021 సంవత్సరం మే నెల 21లోగా ఎంపికైన లబ్దిదారులకు గ్రామం నుండి అర్హులైన 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ అన్ని విధాలుగా ప్రభుత్వంనుండి సహాయ సహకారాలు అందించబడతాయని ఇరిగేషన్ ఈఈ రాములు వివరణ ఇచ్చారు.

కనుమరుగుకానున్న పచ్చని పొలాలు:

తాత ముత్తాతలనాడు సంపాదించిన పొలాలు పాడి పంటలను తమ కళ్లముందే ప్రాజెక్టు ముంపు కాలగర్భంలో కలిసిపోవడం మహిళలు కలతచెందారు.ఒకరినొకరు బాధను వెళ్లగక్కుకుంటూ శోకసముద్రంలో కన్నీరుమున్నీరు అయ్యారు. తమను ఖాళీ చేయమని ఒత్తిడి తీసుకురావడం ఎంతవరకు సమంజసమని అధికారులను శాపనార్థాలు పెట్టారు.సొంతూరు విడిచిపెట్టలేని ,తాము పొరుగూరులో గూడు ఎక్కడ వెతుక్కోవాలంటూ గ్రామస్తులు గుండెలవిసేలా విలవిలలాడారు.ఏదిఏమైనా పూర్తి స్థాయిలో నష్టపరిహారం ,ప్లాట్లు ,ఇంటి నిర్మాణం,ఉద్యోగ ఉపాధి కల్పించి ఇక్కడినుండి ఖాళీ చేసేందుకు జిల్లా కలెక్టర్ ,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చర్యలు చేపట్టాలని బాధితులు కోరారు.

# నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న క్రషర్

**రోడ్డున పడ్డ మృతుని కుటుంబం చోద్యం చూస్తున్న అధికారులు**



**బొమ్మల రామారం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** క్రషర్ నిర్వాహకులు నిబంధనలు గాలికి వదిలేయడంతో ఒక నిండు ప్రాణం బలైన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం లోని రామలింగపల్లి గ్రామ శివారులో రాక్ అండ్ స్టాండ్ క్రషర్లు లో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అడింగల్ జిల్లా పాడికల్ తాలూకా వారాశి గ్రామానికి చెందిన సాహెబ్ సింగ్ తండ్రి రామ్ సియా సింగ్ వయస్సు( 23) ఈ నెల మొదటి వారంలో పొట్ట కూటి కోసం ఈనెల మొదటి వారంలో భాగ్యనగర్ స్టోన్ క్రాషార్ (రాక్ అండ్ సాండ్ క్రాషార్) లో డ్రిల్లింగ్ వేయడానికి ఐదుగురు సభ్యులుగా పొట్టకూటి కోసం వచ్చారు .అందులో భాగంగా బుధవారం అర్ధరాత్రి ప్రభుత్వ నిబంధనలను బేఖాతర్ చేస్తూ క్రషర్ యజమానులు బ్లాస్టింగ్ చేయడానికి డ్రిల్లింగ్ వేస్తూ ఉండటం తో పక్కన ఉన్న క్వారీలో కార్మికుడు పడి చనిపోయారు.ఇలా బొమ్మలరామారం మండలంలోని క్రషర్లలో ప్రమాదాలు జరిగి చనిపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు జరుగుతున్న అధికారులు నిమ్మకు నిరేతినట్లు వ్యవహరిస్తు న్నారని సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బొమ్మలరామారం మండల పరిధిలో నిర్వహించే క్రషర్లలో జరిగే అక్రమాలపై పిడికిలి బిగించి అన్ని కోణాలలో సమగ్ర విచారణ చేస్తే అనేక అక్రమాలు బయటికి వచ్చే అవకాశాలు లేకపోలేదు .ఇదే విషయంపై ప్రజాసంఘాల నాయకులు జిల్లా కలెక్టరేట్ కు, మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తుంది. స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం గురువారం విలేకరులతో మాట్లాడుతూ విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నామని చేరుకున్నామని కేసు నమోదు చేసుకొని అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు...

## డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి : డివైఎఫ్ఐ

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 6:*



డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. గురువారం హాలియాలో డ్రగ్స్ నిర్మూలనకు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సే నో టు డ్రగ్స్ అనే ప్రచారంతో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం యువతను చైతన్యం చేయడం కోసం ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అవగాహన సద స్సులు నిర్వహిస్తు, ప్రభుత్వంతో పాటు డివైఎఫ్ఐ కృషి చేస్తుందన్నారు. మారుమూల గ్రామాల్లో కూడా విస్తరించిన ఈ మహమ్మారిని తరమడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు తరి రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరి రమేష్, వర్షిత్, కార్తీక్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థుల ఎంపి క

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 6:*



గత నెల జనవరి 27న దేవరకొండలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ సీనియర్ పోటీలో హాలియా మున్సిపాలిటీలోని ఆకాంక్ష పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆర్. దత్తు, బి.అరవిందు పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 7, 8, 9, 10 తేదీల్లో వరంగల్ జిల్లా బుల్లికుంటలో జరిగే పోటీలో విద్యార్థులు పాల్గొననున్నట్లు పాఠశాల యజమాన్యం పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు, డైరెక్టర్ ఉన్నం శీను బాబు, ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, వైస్ ప్రిన్సిపాల్ ఎండి. కరీం, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ యాదవ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పైలాన్ బస్తీ దావకాన ను ప్రారంభించాలి కాలనీవాసులు

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త*



ఫిబ్రవరి 6 నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని బస్తీ దవకానను తిరిగి ప్రారంభించాలని కాలనీ ప్రజలు అధికారులను కోరుతున్నారు. పైలాన్ కాలనీలోని ప్రభుత్వ బస్తీ దవఖానాను 32 లక్షల రూపాయలతో పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేసి తిరిగి ప్రారంభించకపోవడంతో ఆకతాయిలకు, తాగుబోతులకు అడ్డాగా మారింది. ఈ దవాఖాన ఎంతో ప్రత్యేకత కలిగి ఉంది. ఈ కాలనీ వాసులకు డ్యాం నిర్మాణ కాలం నుండి వైద్య సేవలను అందించింది. పైలాన్ కాలనీలో ఈ ఆసుపత్రి ఉదయము, సాయంత్రము రోగులకు వైద్య సేవలు అందించింది.హిల్ కాలనీలోని ప్రభుత్వ కమల నెహ్రూ ఆసుపత్రికి అనుబంధంగా ఈ దవకాన ఉండేది. దాంతో రోగులకు అన్ని వైద్య సేవలను ఇక్కడ అందించారు. ఇప్పుడు ఈ ఆసుపత్రిని ఆధుని కరించడం పేరుతో గత సంవత్సరం నుండి వైద్య సేవలు నిలిపివేశారు. దీంతో ఈ పరిసరాలలోని వృద్ధులు, వికలాంగులు, మానసిక రోగులు, గర్భిణీ స్త్రీలు, ఇబ్బందులు పడుతున్నారు. ఆ వైద్యసేవలన్నీ ఇప్పుడు నిలిపివేశారు. ఆధునికరించిన తర్వాత కూడా దవాఖానాను ప్రారంభించక పోవడం అధికారుల నిర్లక్ష్యం అని పలువురు ఆరోపిస్తున్నారు. ఆరోగ్యశాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ బస్తీ దవకానను ప్రారంభించాలని స్థానిక నాయకులు, ప్రజలు కోరుతున్నారు .

## జేబీ వెంచర్ ఆర్చి కూల్చివేత పై పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు

*కొండ మల్లె పల్లి ప్రభాత వార్త ఫిబ్రవర 6*



మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల జేబీ వెంచర్ని సుమారు 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. ఈ వెంచర్ కి సంబంధించి ప్రవేశ ద్వారాన్ని సుమారు 2003 వ సంవత్సరంలో ప్రాచీన దేవరకొండ ఖిల్లా ఆకారంలో ఎవరి ప్లాట్లకు ఇబ్బంది లేకుండా వెంచర్ యాజమాన్యం నిర్మించారు. కానీ గురువారం రోజు ఓ ప్లాట్ యజమాని అదనపు స్థలాన్ని ఆక్రమించుకోవాలని ఉద్దేశంతో ఆ ఆర్చి నిర్మాణాన్ని జెసిబి తో కూలదోయడం జరిగింది. గ్రామపంచాయతీకి వెళ్తున్న కొండమల్లేపల్లి గ్రామానికి చెందిన బొడిగె శంకర్ గౌడ్, గౌతమ్ కుంభం యాదగిరి ఆర్చిని కూల్చివేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేశారు. అయితే ఈ విషయంపై ఎంపీడీవోను వివరణ కోరగా గ్రామపంచాయతీ అనుమతి లేకుండా గ్రామ పంచాయతీకి చెందిన ఆర్చిని కూల్చివేయడం సరైంది కాదని ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని పంచాయతీ కార్యదర్శి కి చెప్పినట్లు ఆయన వివరణ ఇచ్చారు.

# నేరాలు-దారుణాలు

## నేటి యువత సత్ప్రవర్తన తో మెలగాలి

*పెద్దవూర ఫిబ్రవరి 6 ప్రభాతవార్త*



నేటి యువత సత్ప్రవర్తన తో మెలగాలని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు అన్నారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల ప్రకారం మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో పోలీస్ వారి తరుపున సాగర్ సీఐ బీసన్న పెద్దవూర మండల కేంద్రం లోని జెడ్పిహెచ్ ఉన్నత పాఠశాల లో కబడ్డీపోటీలు గురువారం అట్ట హాసంగా ప్రారంభి క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. ఈ పోటీలు పోలీస్ వారి ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండా నిర్వహింస్తు న్నామన్నారు.మండలం లో మొత్తం 14 టీములు పోటీలు పాల్గొంటున్నాయని అన్నారు.పోటీలలో గెలువు ఓటములు సహజమని క్రీడాల్లో స్ఫూర్తిని చాటాలని అన్నారు. న్యాయ నిర్నేతలుగా ప్రభుత్వ పాఠశాల లో పనిచేస్తున్న వ్యాయమ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పోటీలు జరుగుతున్నాయని తెలిపారు.మండల స్తాయిలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన రెండు టీములను డివిజన్ స్తాయికి ఎంపిక జరుగుతుందని అన్నారు. డివిజన్ స్తాయిలో ప్రతిభ చాటిన టీములు జిల్లా స్తాయిలో పాల్గొంటా యని అన్నారు. మండలస్థాయి పోటీలలో గెలుపొందిన జట్లు కు ప్రధమ బహుమతి 2500, ద్వితీయ బహుమతి 1500, తృతీయ బహుమతి 1000లుగా నిర్ణయం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎస్ఐ వీరబాబు, పోలీస్ సిబ్బంది, తోడిమ సుధాకర్ రెడ్డి,పాల్గొన్నారు.

## కష్టపడి చదవకుండా ఇష్టపడి చదవాలి

*పెద్దవూర ఫిబ్రవరి 6 ప్రభాత వార్త*



కష్టపడి చదవకుండా ఇష్టపడి చదవాలని ప్రపంచ ప్రఖ్యాత మోటివేటర్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పెద్దవూర పూర్వ విద్యార్థి బోయ సురేందర్ రెడ్డి సౌజన్యంతో వరల్డ్ రికార్డ్ ప్రపంచ ప్రఖ్యాత మోటివేటర్ వేణుగోపాల్ రెడ్డి తో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల భయం తొలగించి కాన్ఫిడెన్స్ ఏర్పరచడానికి చక్కటి క్లాసు నిర్వహించారు. మండలంలోని మొత్తము ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సుమారు 250 మంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పులిచర్ల ప్రధాన ఉపాధ్యాయులు సుదర్శన్ మరియు పెద్దగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్దవూర హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ వేణుధ రెడ్డి జన్మదిన వేడుకలు

**కొండ మల్లె పల్లి ప్రబాత వార్త ఫిబ్రవరి 6** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టిపిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలో వేణుధర్ రెడ్డి అభిమానులతో కలిసి కేక్ కటింగ్ చేసి తదనంతరం పేద ప్రజలకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు కైసర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, వార్డు సభ్యులు,యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ వయు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# విద్యార్థులకు అల్పాహారం

నడిగూడెం, ఫిబ్రవరి 6, (ప్రభాతవార్త):
పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. పాఠశాల సమయానికి ముందు గంటసేపు పాఠశాల సమయం ముగిసిన అనంతరం మరో గంటసేపు రోజు రెండు గంటలు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఈ ప్రత్యేక తరగతులు డిసెంబర్ మొదటి వారం నుండి కొనసాగుతున్నాయి. ఈ విద్యా సంవత్సరం నెల ముందుగానే ప్రత్యేక తరగతులను ప్రారంభించారు. మెరుగైన ఫలితాలను సాధించి జిల్లాను అగ్రభాగంలో నిలిపేందుకు ఒకవైపు విద్యాశాఖ అధికారులు మరోవైపు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పాఠశాల సమయం ముగిసిన తర్వాత గంటసేపు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండడంతో విద్యార్థుల ఆకలి మంటలు తీర్చేందుకుగాను అల్పాహారాన్ని అందజేస్తున్నారు. ఈనెల ఒకటి నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రోజుకో రకం అల్పాహారము అందిస్తున్నారు. దీంతో విద్యార్థులు ప్రత్యేక తరగతులకు సక్రమంగా హాజరవుతూ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు రోజువారీగా టైం టేబుల్ ఏర్పాటు చేసి అందుకు అనుగుణంగా ప్రత్యేక తరగతులు కొనసాగిస్తున్నారు. సిలబస్ పూర్తిగా వించి డివిజన్ చేస్తున్నారు. టెస్టులు నిర్వహిస్తూ విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరీక్షిస్తున్నారు. టెస్టుల్లో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను గుర్తించి మార్కులు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్టులో బలహీనంగా ఉన్నారు మెరుగుపరిచే దిశగా ఉపాధ్యాయులు అడుగులు వేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలంటే సౌకర్యాలు కల్పించడంతోపాటు మెరుగైన ఫలితాలు సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ క్రమంలోనే అల్పాహారాన్ని కూడా అందజేస్తూ విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు.




# ఏఎన్ఎంల సర్వీసు క్రమబద్ధీకరించాలి

నడిగూడెం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:ప్రభుత్వ వైద్యశాలల్లో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం ల సర్వీసు క్రమబద్ధీకరించాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. సుమారు రెండు దశాబ్దాలుగా పనిచేస్తూ గ్రామాల్లో విలువైన సేవలను అందిస్తున్నారని అన్నారు. గతంలో దీక్షలు చేపట్టగా సమస్యలు పరిష్కరిస్తామని ఆందోళనలు విరమింపజేసి నేటికీ పరిష్కరించకపోవడం అన్యాయం అన్నారు. కొత్తగా ఏఎన్ఎం లను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేయడం సరైంది కాదన్నారు. రెండవ ఏఎన్ఎంల సర్వీసు క్రమబద్ధీకరించిన అనంతరం నోటిఫికేషన్ ద్వారా పోస్టులు భర్తీ చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 17 నుండి నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వము స్పందించి వెంటనే వారికి రావలసిన బెనిఫిట్స్ అందజేసి సర్వీసు క్రమబద్ధీకరించాలని కోరారు.

# చిరంజీవి మృతి బాధాకరం

కోదాడ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:
మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన బలుగూరి చిరంజీవి మరణం బాధాకరమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ లు అన్నారు. చిరంజీవి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గురువారం తెలిపారు. చిరంజీవి అంత్యక్రియలలో స్వేరో వ్యవస్థాపక అధ్యక్షులు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని చిరంజీవి భౌతిక దేహం పై పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం కుటుంబాన్ని పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. అంత్యక్రియలలో ప్రత్యేకంగా పాల్గొని ఇద్దరు నాయకులు చిరంజీవి పాడెను మోసి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు భార్య, సంధ్య, అన్నలు బల్గూరి కాశయ్య,మైసయ్య,దుర్గయ్య పిడమర్తి వెంకటేశ్వర్లు, మాతంగి ప్రభాకర్ రావు,స్వేరోస్ రాష్ట్ర నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కలకోవ లో మొదలైన వర్గ పోరు

## ఏడుగురిపై కేసు నమోదు, పోలీస్ పహారా లో గ్రామం

**మునగాల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** మండల పరిధిలోని కలకోవ గ్రామంలో వర్గ పోరు మొదలై ఏడుగురు పై కేసును నమోదు కాగా పోలీస్ పహారా మధ్య గ్రామస్తులు నివాసం కొనసాగుతున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కమ్యూనిస్టుకి కంచుకోటగా ఉన్నటువంటి కలకోవ గ్రామంలో టిఆర్ఎస్ సర్పంచ్ కైవసం చేసుకోగా తిరిగి ఎన్నికల హడావుడి మొదలవుతున్న తరుణంలో గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి కాంగ్రెస్ పార్టీ సిపిఎం పార్టీ నాయకుల మధ్య ఘర్షణ తలెత్తడం జరిగింది. దీంతో గ్రామ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు .ఐదు సంవత్సరాలు పాటు ఎన్నికల అనంతరం ప్రశాంతంగా ఉన్న గ్రామంలో చిల్లర గొడవలు కాస్త చిలికి చిలికి గాలి వాన లాగా పార్టీ నాయకులు పంతానికి తీసుకొని పోలీస్ స్టేషన్ల మెట్లు ఎక్కారు. దీంతో ఇరు వర్గాలకు సంబంధించిన ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. గ్రామంలో ఎప్పుడు ఎలాంటి వాతావరణం నెలకొంటుందని ముందస్తు చర్యలుగా పోలీస్ పహార మధ్య గ్రామం ఉన్నట్లు చెప్పారు. పార్టీల పంతాలకు పోయి ఘర్షణ వాతావరణం తావిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఆమోదం హర్షనీయం

నడిగూడెం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:



తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింప చేసినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నీ ఆయన నివాసంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం తో కలిసి గురువారం నడిగూడెం మండలం చాకిరాల గ్రామానికి చెందిన రాష్ట్ర టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ కో ఆర్డినేటర్ యాతాకుల ప్రమోద్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఎస్సీలకు ఇచ్చిన మాట సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం హర్షనీయమన్నారు. సుదీర్ఘ పోరాటానికి ఫలితం దక్కిందన్నారు. ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలి

కోదాడ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:



సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే చేనేత వస్త్రాలను అందరూ ప్రోత్సహించాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. గురువారం పట్టణంలోని టిటిడి కళ్యాణమండపం నందు ఏర్పాటుచేసిన చేనేత హస్తకళ ప్రదర్శన మరియు అమ్మకమును ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఇక్కడి ప్రదర్శనలో చేనేత దుస్తులు రకరకాల మోడల్స్ లో తక్కువ ధరకే లభిస్తాయని నేటి నుండి ఈనెల 20 వ తారీఖు వరకు 15 రోజులపాటు నిర్వహించే ఈ ప్రదర్శన అమ్మకములను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రావణ్ చౌదరి, వినోద్ కుమార్, వంగవీటి గురుమూర్తి, పబ్బా గీత, జగిని ప్రసాద్, గరినె శ్రీనివాసరావు, ఆగిర్ మధు, బెలిదే భరత్, వల్ల అశోక్, బోనాల సైదారావు, వంగవీటి లోకేష్, పబ్బ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత స్థాయి కబడ్డీ పోటీలకు నల్గొండ జిల్లా విద్యార్థులు ఎంపిక

## శుభాకాంక్షలు తెలిపిన ఏకల్ అభియాన్ జిల్లా సమితి అధ్యక్షుడు వనం జగదీశ్వర్

**దేవరకొండ, ఫిబ్రవరి ౦6, ప్రభాతవార్త:** అఖిలభారత ఏకల్ అభియాన్ ఆధ్వర్యంలో ఒడిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో ఈనెల 8 ,9, 10వ తేదీల్లో జరిగే అఖిల భారత స్థాయి ఖేల్ ఖుద్ (కబడ్డీ) ఆటల పోటీలకు నల్లగొండ జిల్లా అంచల్ సమితి ఏకల్ విద్యాలయ నుండి 11 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఏకల్ అభియాన్ జిల్లా సమితి అధ్యక్షుడు వనం జగదీశ్వర్ గురువారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ ఈ పోటీలకు వెళ్లే విద్యార్థులను జిల్లా సమితి కార్యాలయం నుండి ఉదయం 6 గంటలకు హాలియా, పీఏ పల్లి మండలాల వివిధ గ్రామాల నుండి పంపించినట్లు పేర్కొన్నారు. ఈ పోటీలో ఘన విజయం సాధించాలని జగదీశ్వర్ ఆకాంక్షిస్తూ బయలుదేరిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దక్షిణ తెలంగాణ ప్రశిక్షణ ప్రముఖ్ పంగనూరి లింగయ్య, దక్షిణ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వనం సుజాత, అభియాన్ ప్రముఖ్ శివకుమార్, జిల్లా అంచల్ సమితి అభియాన్ వెంకటయ్య, కార్యాలయ ప్రముఖ్ మహేష్, ఖేల్ ఖుద్ ఇన్చార్జి సైదులు, కవిత, శారద, శశికళ, మొగులయ్య, చెన్నయ్య తదితరులు ఉన్నారు.



# సాయి మందిరంలో అన్న ప్రసాదం వితరణ

**మునగాల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని శ్రీ హరిహర సుతఅయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగణంలోని షిర్డీ సాయిబాబా మందిరంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మునగాల మండల కేంద్రానికి చెందిన అలుగుబెల్లి. చంద్రశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సుశీలమ్మ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తులు తమ వంతు ఆలయాలకు సహకారం అందించాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ భక్తి భావంతో కలిగి ఉండడంతోపాటు సేవా కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమములో దేవరపల్లి మల్లీశ్వరి దేవినేని రవికుమార్, తొగరు సీతారాములు, చలపతి, నాగేశ్వరావు, రాజేష్, వెంకట నారాయణ, కోదాటి శ్రీను భక్తులు పాల్గొన్నారు.



# జిల్లాకేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానివరకు నాలుగులేన్ల రోడ్డు

## -మండలకేంద్రాల నుంచి జిల్లాకేంద్రాలకు డబుల్‌లేన్ రోడ్డు

## -రోడ్లు భవనాల ప్రత్యేకప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జిల్లాకేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానివరకు నాలుగులేన్ల రోడ్డు, అదేవిధంగా మండలకేంద్రాల నుంచి జిల్లాకేంద్రాలకు డబుల్‌లేన్‌ల రోడ్ల విస్తరించడం జరుగుతుందని, రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు సమర్పించాలని రోడ్లు భవనాల ప్రత్యేకప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల ప్రత్యేక ప్రధాన కారనయదర్శి వికాస్‌రాజ్ అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర రోడ్లు నిర్మాణ అండ్ విస్తరణ వ్యవస్థపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా టెలీకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో రోడ్లు భవనాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్రరాజధాని వరకు నాలుగు లైన్ల రోడ్డు, మండలకేంద్రాల నుంచి జిల్లా కేంద్రాల వరకు డబుల్ లైన్ రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు పంపించాలని అన్ని జిల్లాల కలెక్టర్ లను ఆదేశించారు. అలాగే జిల్లా స్థాయిలో ఈరోడ్ల విస్తరణకు కలెక్టర్ చైర్మన్‌గా, రోడ్ల నిర్మాణ ఏజెన్సీ నుంచి ఒకరు, ఈఈ ఒకరు సభ్యులుగా ఈ కమిటీ లో ఉంటారని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక ఉత్తీర్ణత సాధించాలి

రామన్నపేట ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అత్యధిక తీర్ణత సాధించాలని ఎంపీడీవో యాకోబు నాయక్, ఎంఈఓ గవ్వజ్యోతి లు సూచించారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2025 మార్చిలో జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక ఉత్తీర్ణత సాధించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో వేకువ జామున స్థానికంగా ఉన్న విద్యార్థుల ఇండ్లలోకి వెళ్లి ఎం లేపి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సదుపాయాలు, విద్యా బోధన లాంటి వివరాలు వారికి విడమర్చి తెలియజేశారు ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి 5000 రూపాయలు పారితోషికం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజనా కుమారి, జె .హెబ్బతి, ఎస్తర్ రాణి, స్వరూప రాణి లక్ష్మీ సామ్రాజ్యం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## సంపన్నులకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్

మోత్కూర్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త.

2025 26 సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజల కడుపు కొట్టి సంపన్నులకు దోచి పెట్టే విధంగా ఉందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు తీవ్రంగా విమర్శించారు మోత్కూరు మండలం పాలడు గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూకేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్మికులకు, కర్షకులకు, మహిళలకు, సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా, సంపన్న వర్గాలకు, పెట్టుబడి దారులకు, కార్పొరేట్ శక్తులకు మేలు చేసేవిధంగా ఉందని అన్నారు. ప్రజలకు కొనుగోలు శక్తిని పెంచే ప్రతిపాదన కాని, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించి, సామాన్య ప్రజలకు లాభం చేకూర్చలా ఏ ఒక్క అంశం లేదని విమర్శించ్చారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణా రాష్టనికి తీవ్ర అన్యాయం చేసిందని, ఈ రాష్టంలో 8



మంది ఎమ్మెల్యే లు, 8 మంది ఎంపీ లు ఉన్నా, తెలంగాణ రాష్టానికి రావలసిన నిధులు తేవడంలో బీజేపీ పూర్తిగా విఫలమైనదని అన్నారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, చింతకింది సోమరాజు, ఉప్పలయ్య పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

మోత్కూర్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మోత్కూర్ గాంధీ నగర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ జి లక్ష్మీ నరసింహా రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండవని రామచంద్ర గౌడ్ తదితరులు మాట్లాడారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్, మెంట




నరసింహ, పల్లి బిక్షం, కురెల్ల శ్రీరాములు, పల్లపు సమ్మయ్య, కూరెల్ల నరసింహ, కూరెళ్ల పక్కిర్, మెంట నగేష్, మెంట సురేష్, రాంపక పరుశరాములు, కూరెళ్ల ముత్తయ్య,కూరెళ్ల సోమయ్య, ఇంద్రాల బిక్షం, మందుల లింగయ్య, మెంట రాజు,మెంట పక్కిర్, కూరెళ్ల సోమయ్య, కూరెళ్ల యాదయ్య, కళ్లెం యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఫోటోకి పాలాభిషేకం

రామన్నపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ నివేదికను ప్రవేశపెట్టి తీర్మానం చేయడంపై గురువారం రామన్నపేట సుభాష్ సెంటర్ లో మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెట్టి తీర్మానం చేయడం కాంగ్రెస్ మార్క్ విజయమన్నారు. దీనికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులకు, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ



వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సాహసోపేతమైందని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జెల్ల వెంకటేశం, గోదాసు పృథ్వీ, సాల్వేర్ లింగం, బొడ్డు సురేందర్, బొడ్డు శంకరయ్య, జమీరుద్దీన్, మంద చంద్రయ్య,కొమ్ము శేఖర్,నోముల ప్రవీణ్ కుమార్,గురుకు శివ,నోముల లింగయ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



:జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి మహాత్మా జ్యోతిబ ఫూలే తెలంగాణ బి. సి వెల్ఫేర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత విద్యార్థులకు బాలల హక్కులు, లీగల్ సర్వీసెస్ యూనిట్ చిల్డ్రన్, మాదక ద్రవ్యాల వలన దుష్ఫలితాలు సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు పి ఒ ఎస్ హెచ్ చట్టంపై అవగాహన కల్పించారు. పాఠశాలలో వసతులు, భోజనము పరిశీలించి పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా కార్యక్రమంలో పలు రకాల సేవలు అందిస్తున్న పారా లీగల్ వాలంటీర్లకు తగు సూచనలు చేశారు.ప్రిన్సిపల్ శ్రీనివాస్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా సేవలు అందిస్తున్న పారా లీగల్ వాలంటీర్ల సేవలను సమీక్షించి తగు సూచనలు చేసారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించాలి

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని జెడ్పి సీఈవో శోభారాణి అన్నారు. గురువారం వేకువ జామున భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఓ భరత్ ఇంటి తలుపు తట్టి విద్యార్థి చదువుతున్న తీరుపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థాయికి ఎదిగేలా విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా భరత్ కు స్టడీ చైర్, పరీక్ష ప్యాడ్ అందజేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అత్యధిక ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులకు వివరించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## పేదరికం చదువును అడ్డుకోకూడదు

గుండాల జనవరి 6 ప్రభాతవార్త :



పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కావద్దని గుండాల సిఆర్పి దేవనబోయిన లింగయ్య యాదవ్ అన్నారు.మండలం లోని వస్తా కొండూరు గ్రామం నుంచి ఉపాధి కోసం పట్టణానికి వెళ్లి ఆర్థిక ఇబ్బందుల వలన సొంత గ్రామము వచ్చి నెల రోజుల నుంచి బడికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటున్న బాదే సలోమి గుర్తించిన సి అర్ పి లింగయ్య అమ్మాయి వివరాలు సేకరించారు. సలోమి మాడపాటి హనుమంతరావు గర్ల్స్ హై స్కూల్ నారాయణగూడ లో ఎనిమిదవ తరగతి చదువగా, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి సి ఆర్ పి నిర్దేశించిన లక్ష్యాన్ని జయించేది చదువు తొటేన ని అవగాహన కలిగించి గుండాల కస్తూర్బా గాంధీ పాఠశాల లో 8వ తరగతిలో చేర్పించారు. సిఆర్పి లింగయ్య విధినిర్వహణలో చూపించే నిబద్ధతకు మండలం లోని పలువురు ఉన్నతాధికారులు, టీచర్స్ అభినందించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

రామన్నపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన బత్తుల బక్క మల్లయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో ప్రైవేట్ చికిత్స చేసుకోగా ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవడంతో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి సహకారంతో మంజూరైన 32 వేల రూపాయల చెక్కును గురువారం నాయకులు బత్తుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందించారు ఈ కార్యక్రమంలో రాచకొండ అనంత చారి భీమగారి కృష్ణయ్య శ్రీనివాస్ రెడ్డి , బత్తుల పెద్దోళ్ల మల్లేశం కృష్ణ దాసరి మల్లేశం దిండు శ్రవణ్ కుమార్ దొంతబోయిన గణేష్ ఉమ్మ ప్రశాంత్ తూర్పునూరు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## బడుగులను అడుగు కు తొక్కడమే కాంగ్రెస్ లక్ష్యమా

**మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్**

రామన్నపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన అరచేతి లో వైకుంఠం లా ఉందని ఎందుకంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సర్వే లో కంటే బీసీ ల జనాభా తగ్గియడం అంటే రాజకీయ పదవుల కోసం అగ్ర కులాల సంఖ్య ను పెంచి కింది కులాల జనాభా తగ్గించడంతో బీసీలను అవమానించడమేనని ఆరోపించారు 60 ఉండాల్సిన బీసీ ల ను 46 కు తగ్గియడం ఇది ఒక బోగస్ సర్వే అని, ప్రజలను మభ్యే పెట్టె విధంగా గ్రామాల వారీగా కులాల జనాభాను ప్రభుత్వం నివేదికను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.అదేవిదంగా 11 రిజర్వేషన్ లు రావాల్సిన మాదిగలకు 9 ప్రతిపదించాడం కాంగ్రెస్ కుటిల రాజకీయాలకు నిదర్శనం గా ఉందని, ఇలాంటి తల తోక లేని సర్వే ని అమలు చెయ్యొద్దు అని రామన్నపేట మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ గారు పేర్కొన్నారు

# బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిర్వహించే ధర్నాను జయప్రదం చేయండి

...తుమ్మల వీరారెడ్డి



**చండూరు(గట్టుప్పల),6ఫిబ్రవరి,ప్రభాతవార్త:** కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ విధానాలను నిరసిస్తూ అందుకు వ్యతిరేకంగా ఈ నెల 19న ఇందిరా పార్కువద్ద జరిగే ధర్నాను రైతులు,కూలీలు,అసంఘటిత కార్మికులు, వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శితుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు.గురువారం మునుగోడు నియోజకవర్గ స్థాయి సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం గట్టుప్పల మండల కేంద్రంలో జిల్లా కమిటి సభ్యుడు కర్నాటి మల్లేశం అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్ వల్ల పేదలకు ఒరిగిందేమీ లేదని అన్నారు.నామమాత్రపు కేటాయింపులతో కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు.ఇది పేదల బడ్జెట్ అని చెప్పడం మోసపూరిత కుట్ర అని అర్ధమవుతుందన్నారు. కార్పొరేట్ శక్తులకు మోకరిల్లే బడ్జెట్‌లా ఉందని విమర్శించారు.ఈ బడ్జెట్ బిజెపి రాజకీయ ప్రయోజనంకోసం పెట్టిన బడ్జెట్అని ,ఈ బడ్జెట్‌ను వ్యతిరేకించాలని ప్రజలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే ధర్నాలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండా శ్రీశైలం,పాలడుగు నాగార్జున,నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి,మునుగోడు మండలకార్యదర్శి సాగర్ల మల్లేశం,మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య,చండూరు మండల కార్యదర్శి జెరిపోతుల ధనుంజయ,ప్రజా సంఘాల నాయకులు వరికుప్పల ముత్యాలు,కట్ల లింగస్వామి, లక్ష్మీ కర్నాటి సుధాకర్,కర్నాటి వెంకటేశం,కకునూరి నగేష్,పెద్దగోని నరసింహ,శ్రీనివాస్, శ్రీశైలం,ఖమ్మం రాములు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే పిఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం

..భూతరాజు ధనలక్ష్మి



**చండూరు,6ఫిబ్రవరి,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే పిఆర్ఆర్ అక్కమని శ్రీ ఆంజనేయ ఇంజనీర్ అండ్ డిజైనర్ భూతరాజు ధనలక్ష్మి .గురువారం మండల పరిధిలోని బంగారుగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉపయోగపడేవిధంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించబడిన లాస్ట్ మినిట్ రివిజన్ బుక్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు,గురుకుల పాఠశాలలు,ఆదర్శ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్రస్థాయి నిపుణులచేత పదవతరగతి పరీక్షల కోసం ప్రత్యేకంగా రూపొందింపజేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు.ఇంతటి మంచి అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామలింగయ్య,,ఉపాధ్యాయులు అరుణ, వెంకటేశ్వర్లు, బాబమ్మ, తులసి, శోభ,ఫౌండేషన్ సభ్యులు ఇరిగి రామకృష్ణపల్లె రాజు,పల్లె చరణ్,కొండ్రెడ్డి చింటూ,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు క్రీడా సామాగ్రి అందజేత

*కట్టంగూర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*



లయన్స్ క్లబ్ నల్లగొండ ఆధ్వర్యంలో కట్టంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు క్రీడా సామాగ్రిని ఉచితంగా అందజేశారు. దాత లయన్ రేపాల మదన్ మోహన్ ఆర్థిక సహాయంతో క్రీడా సామాగ్రిని లైన్ సభ్యులు పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాధికారి అంబటి అంజయ్య మాట్లాడుతూ పాఠశాలకు క్రీడా సామాగ్రిని అందజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. లయన్ రేపాల మదన్ మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు శారీరక మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలని పాఠశాల విద్యా స్థాయి నుండి చదువుతోపాటు క్రీడలను కూడా సమాంతరంగా నేర్చుకోవాలని అప్పుడే ఉన్నత లక్ష్యాల వైపు చేరుకుంటారన్నారు. లైన్స్ క్లబ్ కార్యదర్శి నిమ్మల పిచ్చయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తమ వంతు సహకారాన్ని అందించాలనే లక్ష్యంతో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మున్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేస్తామని తెలిపారు రీజినల్ చైర్ పర్సన్ ఆమంచి రాజలింగం మాట్లాడుతూ పదో తరగతిలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన పాఠశాల చెందిన విద్యార్థులకు రూ.5వేల నగదు పురస్కారాన్ని అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్మన్ చెరుకూరి రామకృష్ణ, నాయకులు జి.అశోక్ రెడ్డి, పున్నా రవీందర్, గట్టుపల్లి రవీందర్ రెడ్డి, ఎర్రమాదా అశోక్, మంద శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి లక్ష విరాళం

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 6:** హాలియా మున్సిపాలిటీలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్మిస్తున్న ఆంజనేయస్వామి దేవస్థానం నిర్మాణానికి ఎం సి ఎం ఫౌండేషన్ చైర్మన్ నల్గొండ ఆంజనేయులు నల్గొండ చంద్రయ్య మంగమ్మల జ్ఞాపకార్థం 1,00,116 రూపాయల విరాళాన్ని గురువారం ఆలయ చైర్మన్ మేడిపల్లి మోహన్ రావుకు అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయం అందజేయడం ఆనందంగా ఉందని, మును ముందు కూడా మరెన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాకునూరి నారాయణ గౌడ్, గౌని రాజ రమేష్ యాదవ్, వడ్డె సతీష్ రెడ్డి, బాలరాజు యాదవ్, ఫౌండేషన్ సభ్యులు ఆకుల శీను, లోకసాని శీను, వనమాల కోటయ్య, చిటిమల్ల శివ, బండి కిరణ్, కేసాని రాజేష్, గుండ్ల సాయి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ గా జూలకంటి చంద్రశేఖర్ రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 6:*



బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ గా హాలియా మున్సిపాలిటీకి చెందిన జూలకంటి చంద్రశేఖర్ రెడ్డి ఎన్నికయ్యారు. చంద్రశేఖర్ రెడ్డి గతంలో ఏబీవీపీ , వివిధ క్షేత్రాలలో క్రియాశీలకంగా పనిచేయడమే కాక బిజెపి మండల పార్టీ అధ్యక్షులుగా, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర పార్టీ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమించినందుకు రాష్ట్ర పార్టీకి, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డికి, సీనియర్ నాయకులు చెన్ను వెంకట నారాయణ రెడ్డికి, అసెంబ్లీ కన్వీనర్ చలమల వెంకటరెడ్డికి, జిల్లా నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.

## మునుగోడు వార్త

# కబడ్డీ పోటీలను ప్రారంభించిన సిఐ వెంకటయ్య

**చండూరు,6(ఫిబ్రవరి,(ప్రభాతవార్త:**



మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా చండూరు మున్సిపాలిటీ పరిధిలోని డాన్‌బోస్కో కళాశాలయందు గురువారం చండూరు సిఐ వెంకటయ్య ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత డ్రగ్స్,గంజాయికి బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో చండూరు ఎస్ఐ వెంకనన, డాన్‌బోస్కో కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడు..

...క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



**మునుగోడు,6ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మునుగోడు గ్రామంలో ఒక మైనర్ బాలుడు తప్పిపోయిన సంఘటన చోటు చేసుకుంది.వివరాల ప్రకారం బాలుడి తల్లి తన కుమారుడు తప్పిపోయాడని బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడంతో పోలీసులు కిడ్నాప్ కేసుగా నమోదు చేసుకుని ,చండూరు సిఐ వెంటయ్య ఆధ్వర్యంలో గురువారం అట్టి బాలుడికోసం గాలింపు చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో బాలుడు వారి ఇంటి పక్కనగల వట్టికోటి నరసింహ ఇంటిపై ఉండటంతో గమనించిన వెంటనే పోలీసులు బాలుడిని వారి తల్లిదండ్రులకు అప్పగించారు.ఈ సందర్భంగా నల్లగొండ డిఎస్పీ కె.శివరాంరెడ్డి చండూరు సిఐ వెంకటయ్యను అభినందించారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

*కట్టంగూర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త*

ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం చిత్రపటాలకు గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీ యందు అంబేద్కర్ నగర్ యూత్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఎమ్మార్పీఎస్ పోరాటాన్ని న్యాయబద్ధమైనదని, ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు మాట్లాడిన ఆనాటి ప్రతిపక్ష సభ్యులు ఈనాటి ముఖ్యమంత్రి మాట తప్పకుండా మాదిగల న్యాయబద్ధమైన హక్కులను పరిరక్షించుటకు ఎస్సీ వర్గీకరణను బిల్లును ప్రవేశపెట్టినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారు కృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మర్రి రాజరత్నం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడి విజయ్, ఊటుకూరి శ్రీను,మైనం అంబేద్కర్, మునుగోటి వెంకన్న, మాతంగి ప్రశాంత్, అంబేద్కర్ నగర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సాహిత్య రంగంలో రాణించాలి

**మంత్రదండం కథల సంపుటి ఆవిష్కరణ**

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త :** విద్యార్థులు సాహిత్య రంగం లోనూ రాణించాలని, విలువలున్న రచనలు సమాజాభివృద్ధికి దోహదం చేస్తాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రచించిన, ఆపాఠశాల తెలుగు భాషోపాధ్యాయురాలు, ప్రముఖ రచయిత్రి డాక్టర్ ఉప్పల పద్మ సంపాదకత్వంలో ప్రచురించబడిన మంత్ర దండం కథల సంపుటిని గురువారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే దిశగా సృజనాత్మక ఆలోచనలు విద్యార్థులలో పెంపొందాలని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రచనలు రావాలని, సమాజ వికాసం సాహిత్యంతోనే సాధ్యమని అన్నారు. రచయిత్రిగా, ఉపాధ్యాయినిగా ఉప్పల పద్మ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. విద్యార్థులు రచించిన కథలను చదివి వారి ప్రతిభను ప్రశంసించారు. త్వరలోనే పాఠశాలను సందర్శిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ అధ్యాపకులు డాక్టర్ సాదం ఐలయ్య, ఎస్‌సీఈఆర్‌టీ ఫ్యాకల్టీ పఠాన్ ఎఫ్ ఖాన్, పల్లెర్ల సురేందర్, చిలుకూరి మధు, నాగరాజు పాల్గొన్నారు.

# వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**కొనసాగుతున్న భక్తుల రద్దీ**

**శేషవాహనంపై ఆదిదంపతులు**





**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త** తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న ప్రసిద్ధ శైవక్షేత్రం భక్తుల కొంగుబంగారంగా భాసిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడలరామలింగేశ్వర స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాలలో భాగంగా గురువారం తెల్లవారు ఝామున శేషవాహనసేవను నిర్వహించి స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. మేళ తాళాలతో ఆలయ ప్రాంగణంలో శేషవాహనంపై వేంచేసి ఉన్న ఆదిదంపతులను దర్శించుకోడానికి భక్తులు బారులు తీరారు. నిత్యకైంకర్యాల అనంతరం బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం గవ్యాంత మార్జనలు,సూర్యనమస్కారాలు, దీక్షా హోమములు, రుద్ర హోమములు, బలిహరణ, సదస్యం వేదస్వస్తి, సరస్వతీ పూజ,మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, మహానివేదన, నీరాజన మంత్రపుష్పము, ఆంజనేయస్వామి వారికి లక్ష తమలపాకుల పూజ, సాయంకాలం దీక్షా హోమములు, శ్రీసూక్త హోమములు, బలిహరణ, నీరాజన మంత్ర పుష్పములు అనంతరం తీర్థ ప్రసాద వినియోగములు నిర్వహించారు. కార్యక్రమాలలో దేవాలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్,ఆలయ ప్రధానార్చకులు పి.రామలింగేశ్వర శర్మ ,అర్చక బృందం సతీష్ శర్మ, సురేష్ శర్మ, శశిదర్ శర్మ,తదితర అర్చక బృందం,ఆలయ సిబ్బంది ఇంద్రసేనా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మహేందర్,నరేష్,వంశీ, ధోని,రాంబాబు,భరత్ తదితరులు, అధికారులు,ఆలయ సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

**నేడే స్వామి వారి అగ్నిగుండాలు ....**

**సర్వం సిద్ధం చేస్తున్న అధికారులు**

**బ్రహ్మోత్సవాలలో నేడు ...**

07.02.2025 తెల్లవారుఝామున సమస్త పాపనాశకం" శ్రీ స్వామి వారి అగ్నిగుండాలు", పర్వత వాహన సేవ, రేణుకా ఎల్లమ్మ బోనాలు, బిల్వార్చన,నిత్య హోమములు, తదితరాలు

## నల్గొండ జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులుగా ఏళ్ళ భయ్యన్న

*చిట్యాల, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త :*



నల్గొండ జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా చిట్యాల పురపాలికకు చెందిన సీనియర్ జర్నలిస్టు యేళ్ల భయ్యన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల మిర్యాలగూడలో టీయూ డబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా కార్యవర్గంలో చిట్యాల మండలానికి చోటుదక్కగా సీనియర్ జర్నలిస్టు యేళ్ళ భయ్యన్నను ఉపాధ్యక్షుడిగా సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భయ్యన్న మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం పోరాటం చేస్తామని మండల స్థాయిలో ఉన్న పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కార్యవర్గం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనకు అవకాశం కల్పించి, ఎన్నికకు సహకరించిన యూనియన్ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి ప్రధానకార్యదర్శి కలిమిల నాగయ్య, రాష్ట్ర నాయకులు దోసపాటి సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు మాదరి యాదగిరిలతో పాటు పలువురు యూనియన్ నాయకులకు, జర్నలిస్టులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## దైవదర్శనానికి వెళ్తూ... అనంత లోకాలకు

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త :*

తామొకటి తలిస్తే విధి మరొకటి తలవడం అంటే ఇదేనేమో.. దైవ దర్శనానికి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా మరొక యువకుడు తీవ్ర గాయాలపాలైన ఘటన చిట్యాల మండలంలోని వెలిమినేడు శివారులో జాతీయ రహదారి 65పై గురువారం చోటుచేసుకుంది. చిట్యాల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం... కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లాలోని యోర్గేరా గ్రామానికి చెందిన హోనప్ప రాజుతో పాటు ఆతని స్నేహితుడు మల్లేష్ నాయక్ విజయవాడలోని శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి దర్శనానికి గానూ ద్విచక్రవాహనంపై బయలుదేరారు. మార్గమధ్యలో చిట్యాల మండలం వెలిమినేడు శివారులోని జాతీయ రహదారిపైకి రాగానే గురువారం ఉదయం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి జాతీయ రహదారి రైలింగ్ కు ఢీకొట్టింది. దీంతో హోనప్ప రాజు(22)కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందగా అతని స్నేహితుడు మల్లేష్ నాయక్ కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో మల్లేష్ నాయక్ చికిత్స నిమిత్తం నార్కట్ పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించి, అక్కడి నుండి రాయచూర్ కు తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం రాజు మృతదేహాన్ని నల్లగొండలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి తల్లి హోనప్ప నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.




## ఏఎస్ఐ నోముల కోటయ్య భౌతి కాయానికి నివాళులు అర్పించిన దైద

*నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 6*



నకిరేకల్ మండలం పాలెం గ్రామానికి చెంది న తిలీ( ఎక్సైజ్ డిపార్ట్మెంట్) నోముల కోటయ్య యాదవ్ అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు ఈ కార్య క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింత పున్నం, వార్డ్ నెంబర్ వెల్జాల నాగరాజు, నోముల వెంకన్న, నోముల గోవిందరాజు, మాచర్ల శేఖర్, మధు, యాదగిరి, గణేష్, లెనిన్,నాగరాజు,నవీన్ రాజశేఖర్,మరియు దళితులు పాల్గొన్నారు

## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిత

**నల్గొండ డీఎస్పీ కె. శివరాంరెడ్డి**



**చిట్యాల, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త :** చదువులతో పాటు క్రీడల్లో రాణించేవారికి ఉజ్వల భవిషత్తు ఉంటుందని నల్గొండ డీఎస్పీ కె. శివరాంరెడ్డి అన్నారు. చిట్యాల పురపాలికలోని లొయోలా టెక్నో స్కూల్ లో గురువారం గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని నింపేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం నెలకొంటుందన్నారు. ప్రతి ఒక్కరు తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో రాణించేందుకు నిత్య సాధన చేయాలన్నారు. చిన్నతనం నుంచే గెలుపు ఓటములను అలవర్చుకుంటే జీవితంలో ఎలాంటి ఒడిదొడుకులు వచ్చినా తట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, ఎస్ఐ నకిరేకంటి ధర్మా, మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్, జమీరుద్దీన్, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

**జనగామ టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :** జనగామ జిల్లాలో నాల్గవ రోజు గురువారం ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు సజావుగా సాగాయి. జిల్లాలో మొదటిసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విభాగంలో 496విద్యార్థులకు గాను 26 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా పరీక్షలకు 470మంది విద్యార్థులు హాజరయ్యారు. రెండవసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విద్యార్థులు491మంది విద్యార్థులకు గాను 19 మంది విద్యార్థులు గైరాజరు కాగా, 472మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రాక్టికల్ పరీక్షలను డీఐఈవో కే.జితేందర్‌రెడ్డి జనగామలోని ప్రాక్టికల్ సెంటర్ సందర్శించగా, డెక్కుమెంబర్స్ పాలకుర్తి కొడకండ్ల సెంటర్స్‌ను తనిఖీచేయగా, ఫ్లైయింగ్ స్క్వాడ్ నర్మెట, స్టేషన్‌ఘన్పూర్ లోని ప్రాక్టికల్ సెంటర్స్‌ని ఆకస్మిక తనిఖీలు చేశారు.

# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి

**సిఈ లలిత**

**చింతపల్లి ఫిబ్రవరి 6 ప్రభాత వార్త :**

గ్రామాలలో వేసవి కాలంలో తాగునీటి ఎద్దడినివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ సిఈ లలిత ఆదేశించారు. గురువారం నసర్లపల్లి, గోడుకొండ్ల గ్రామాలలోని హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై విభాగలను ఆమె పరశీలించారు.. అనంతరం మండల కేంద్రంలోని మిషన్ భగీరథ నీటి సరఫరా ట్యాంక్ లను పరిశీలించి అధికారులకు రానున్న వేసవిలో త్రాగు నీటి ఏద్దడి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు..ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ...అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవి ప్రారంభమైన దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న గ్రామాలను ముందస్తుగా గుర్తించి ప్రణాళిక బద్ధంగా మిషన్ భగీరథ నీరు క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఈలు క్షేత్ర స్థాయిలో గ్రామాలు తిరిగి త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలని అన్నారు. అన్ని గ్రామాల్లో వెంటనే బోర్ల మరమ్మత్తులు, ఫ్లషింగ్ చేయించాలని ఆదేశించారు. త్రాగు నీటిని వృధా కాకుండా గ్రామాలలో ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, ప్రజల్లో అవగాహన



కల్పించాలని అన్నారు. ముందే గ్రామాల వారీగా సమీక్షించుకుని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవిలో గ్రామాల్లో ఓహెచ్ఎస్ ట్యాంకులను శుభ్రంగా ఉంచి, వ్యాధులను నివారించుటకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా పది రోజులు స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం జరుగుతుందని తెలిపారు.ఇందులో పంపశెట్స్ రిపేర్స్ , పైప్ లైన్ లీకేజీస్ అన్ని బాగు చేయించుడం జరుగుతుందని తెలిపారు..వారి వెంట మిషన్ భగీరథ ఎస్ ఈ కృష్ణయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మినారాయణ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎండి.అత్తర్, ఏ ఈ ఈ లింగం, వున్నారు

## రాముల బండ తండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 6**



నల్గొండ సమీపంలోని రాములబండ తండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రసవాలతోపాటు, పేద ప్రజలకు ఇంకా మంచి వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. గురువారం ఆమె రాములబండ తండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ



చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్లను, సౌకర్యాలను అన్నిటిని పరిశీలించారు. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మంచి వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ ప్రసవాల సంఖ్యను పెంచాలని, అలాగే వైద్య పరీక్షలు, ఓపిని పెంచాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాములబండ తండా పి హెచ్ సి లో స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ లేనందున ఇబ్బందిగా ఉందని ,స్టాఫ్ నర్సుతో పాటు,ల్యాబ్ టెక్నీషియన్ ను ఏర్పాటు చేయాలని కోరగా, తక్షణమే ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు

# క్రీడా పోటీలతో స్నేహ సంబంధాలు మెరుగు

**: జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్**

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 6:** క్రీడా పోటీల ద్వారా గ్రామాల మధ్య, యువకుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగవుతాయని, క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. గురువారం హాలియాలోని భారతీయ సాంస్కృతిక విద్యా మందిర్ పాఠశాలలో మిషన్ పరివర్తన యువత తేజం కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హాలియా సర్కిల్ పోలీస్ వారు నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువకులకు ఇలాంటి క్రీడా పోటీలు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు పోలీస్ వారికి సత్సంబంధాలు మెరుగవుతాయని యువత కూడా క్రమశిక్షణతో సక్రమ మార్గంలోకి వెళ్లేందుకు దోహదపడతాయి అన్నారు. క్రీడా పోటీల్లో గెలుపు ఓటములు సహజమని ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. మిషన్ పరివర్తన యువతేజ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల నుంచి సుమారు 300 టీములు పేర్లు నమోదు చేసుకున్నయని మండలాల్లో గెలుపొందిన వారికి డివిజన్ పరిధిలో, డివిజన్ లో గెలుపొందిన వారికి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి ప్రోత్సాహాలు అందించనున్నట్లు తెలిపారు. క్రీడల్లో పాల్గొన్న యువకులకు



భోజన సదుపాయం కూడా హాలియా పోలీస్ వారు ఏర్పాటు చేశారు. అనంతరం ఎస్పీ క్రీడాకారులతో కబడ్డీ ఆడి యువకులను ప్రోత్సహపరిచారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, హాలియా సీఐ జనార్ధన్ గౌడ్, ఎస్ ఐ లు గోపాలరావు, ప్రసాద్, సిబ్బంది యాదయ్య, శ్రావణ్, శేఖర్, సిహెచ్ నాగరాజు, మండల విద్యాధికారి గుండ కృష్ణమూర్తి, పి ఈ టి లు ఎడవల్లి రాంబాబు, కర్తయ్య, వెంకటరామిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మర్రి రాజరత్నానికి గౌరవ డాక్టరేట్

**కట్టంగూర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా కందుకూరులో ఏబీఎఫ్ఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిస్సా, తమిళనాడు నాలుగు రాష్ట్రాల నుండి 130 మందికి గౌరవ డాక్టర్ రేట్స్ ప్రధానం చేయగా ఇందులో ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కట్టంగూరు మండల కేంద్రంలోని చెందిన మర్రి రాజరత్నంకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మర్రి రాజరత్నం ఏబీఎఫ్ఎంఎస్ ట్రెజరర్ సుజయ్ కి, టిబిసిసి అధ్యక్షులు భాగ్యనందనానికి, ప్రధాన కార్యదర్శి చికామణి, ట్రెజరర్ ప్రసాద్ రావు, ట్రైబుల్ కిరణ్ కుమార్ సోపాటి తదితరులకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. కాగా మర్రి రాజరత్నం నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గా పనిచేశారు.



# నల్లగొండ వార్త

## ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ లో భాగంగా నాలుగో రోజు మూడు నామినేషన్లు దాఖలు

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 6**



వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామి నేషన్లలో భాగంగా గురువారం ముగ్గురు అభ్యర్థులు వారి నామి నేషన్లను దాఖలు చేసినట్టు నల్గొండ జిల్లా కలెక్టర్ మరియు వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం నామినేషన్లు వేసిన వారిలో ప్రజావాణి పార్టీ తరఫున లింగిడి వెంకటేశ్వర్లు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారని, స్వతంత్ర అభ్యర్థులుగా అర్వ స్వాతి, నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం వేంపాడు మరియు చాలిక చంద్రశేఖర్ మేడ్చల్ మల్కాజ్గిరి కూకట్పల్లి హైదరాబాద్ వారు చెరో సెట్ నామినేషన్ దాఖలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.నామినేషన్ల స్వీకరణ సందర్భంగా మిర్యాల గూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కలెక్టర్ తో పాటు ఉన్నారు.

## క్రీడలతో మానసిక ప్రశాంతత

**కట్టంగూర్ ఎస్సై ఎం.రవీందర్**

**కట్టంగూర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త** క్రీడా పోటీల ద్వారా యువతలో



దేహ దారుఢ్యంతోపాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని కట్టంగూర్ సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్, మండల విద్యాధికారి అంబటి అంజయ్యలు పేర్కొన్నారు. గురువారం వారు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నల్లగొండ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా కట్టంగూర్ మండల పోలీస్ శాఖ తరపున యస్.ఐ. రవీందర్ మండలంలోని యువతకు కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా విద్యపై, క్రీడలపై దృష్టి సారించి మంచి ఉన్నత విద్యావంతులుగా, మంచి క్రీడాకారులుగా గుర్తింపు పొందాలని సూచించారు. క్రీడలలో గెలుపోటములు సహజమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కబడ్డీ పోటీలలో విజేతగా నిలిచిన కట్టంగూర్ టీం కి మొదటి బహుమతి గా రూ 5,116, రెండవ బహుమతి మునుకుంట్ల టీం కి, రూ 2,500/ మూడవ బహుమతి దుగునవెల్లి గ్రామ టీం కి రూ 1,500/ లు మహిళా విబాగములో విజేతలకి రూ.2 ,116 / లను ఎస్సై రవీందర్, ఎంఈఓ అంజయ్య లు అందజేసి క్రీడాకారులను అభినందించారు. ఈ పోటీలను ఉన్నత పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు విజయ్ కుమార్, పుల్లయ్య, మాణిక్యంల ఆధ్వర్యములో నిర్వహించారు. ఈకార్యక్రమములో పోలీస్ సిబ్బంది బండారు సతీష్ గౌడ్, దుర్గా ప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ ట్రాఫిక్ సి ఐ ని సస్పెండ్ చేయాలి

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :

వరంగల్ జిల్లా బార్ అసోసియేష న్ సభ్యుడు న్యాయవాది గంధం శివ పై హనుమకొండ సిఐ అతని అనుచర కానిస్టేబుళ్లు దురుసు గా ప్రవర్తించడమే కాకుండా చట్టా న్ని చేతిలోకి తీసు కొని భౌతిక దాడికి పాల్పడిన వారిని వెంటనే సస్పెండ్ చేయా లని స్థానిక న్యా య వాదులు డిమాండ్ చేశారు. హుజూర్ నగ ర్ బార్ అసోసి యేషన్ ఆధ్వర్యం లో గురువా రం న్యాయవాదులు తమ కోర్టు విధులను బహిష్కరించి న్యాయ స్థానం ముందు నిరసన తెలియ జేశారు. ఈ సందర్భంగా పలువు రు న్యాయ వాదులు మాట్లాడు తూ న్యాయ వాదిపై పోలీసులు దురుసు చర్యను తీవ్రంగా ఖండి స్తున్నామని వారిపై వెంటనే చట్టపర మైన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు.న్యా యవాదుల పై ఇటీవల కాలంలో తరచుగా పోలీసుల దౌర్జన్యాలు పెరిగిపోయాయని న్యాయ వాదులకు రక్షణ చట్టాన్ని వెంట నే రూపొందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టానికి విధేయులుగా ఉంటూ విధులను చట్ట ప్రకారం నిర్వహి స్తున్న న్యాయవాదులపై పోలీసు ల దౌర్జ న్యం గర్హనీయమన్నారు. దాడికి పాల్పడిన పోలీసులపై చట్టపర మైన చర్యలు తీసుకోన ట్లయితే తెలంగాణ రాష్ట్ర వ్యా ప్తంగా న్యాయవాదులు ఉద్య మాన్ని ఉధృతం చేస్తారని హెచ్చ రించారు. కార్యక్రమంలో భాగం గా తమ విధుల బహిష్కరణకు న్యాయ మూర్తులు



సహకరించా లని కోరుతూ రెండవ అదనపు జిల్లా న్యా యమూర్తి డాక్టర్ శ్యాం శ్రీ, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యా మ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ లకు వినతి పత్రాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదు లు కాల్వ శ్రీనివాసరావు,చనగాని యాదగిరి,వట్టికూటి అంజ య్య, కమతం నాగార్జున, రమ ణారెడ్డి, మీసాల అంజయ్య, విజికే మూ ర్తి, ఊదారి యాదగిరి, రామల క్ష్మారెడ్డి బుడిగ నరేష్,చక్రాలవెంక టేశ్వర్లు, ఎమ్మెస్ రాఘవరావు నాగేష్ రాథోడ్, లతీఫ్, పాలేటి శ్రీనివాసరావు, మద్దుల నాగేశ్వ రరావు, రమేష్, బానోతు శ్రీను నాయక్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మటంపల్లిలో ఇనుపయుగపు ఆనవాళ్లు

మఠంపల్లి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

సూర్యాపేట జిల్లా, హుజూర్‌నగర్ మండలం, మటంపల్లిలో ఇనుపయుగపు ఆనవాళ్లున్నాయని పుం



రావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, సీఈవో, డా. ఈమని శివనాగిరెడ్డి తెలిపారు. కొత్త తెలంగాణా చరిత్ర బృందం సభ్యులు, అహోబిలం కరుణాకర్, నసీరుద్దీన్, చంటి ఇచ్చిన సమాచారం మేరకు గురువారం నాడు, ఆయన మటంపల్లి పాత శివాలయం దారిలో రోడ్డు పక్కనే ఉన్న 12 అడుగల ఎత్తు, 5 అడుగల వెడల్పు, 6 అంగుళాల మందం ఉన్న నిలువురాయి (స్మారకశిల)ని క్షుణ్ణంగా పరిశీలించి మటంపల్లి క్రీ.పూ.1000 ఏళ్ల నాటి ఇనుపయుగపు స్థావరమని చెప్పారు. ఆకాలంలో మరణించిన వారిని ఒక గుంటలో పూడ్చి, పైన మట్టితో కప్పి, గుర్తుగా ఒక స్మారక శిలను నిలిపే ఆచారముండేదని, అందులో భాగంగానే ఈ నిలువురాతిని ఇక్కడ ఏర్పాటు చేశారని చెప్పారు. పురావస్తు, చారిత్రక ప్రాధాన్యతగల ఈ నిలువురాయిని కాపాడుకోవాలని మటంపల్లి గ్రామస్థులకు శివనాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సహకరించిన హుజూర్‌నగర్ బార్‌కౌన్సిల్ అధ్యక్షులు, ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ సాముల రామిరెడ్డికి శివనాగిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# సోమప్పలోశివరాత్రిమహోత్సవాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి

మంత్రి ఉత్తమ్ చొరవ చూపాలని భక్తుల వినతి



నేరేడుచర్ల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త ప్రముఖ శైవ క్షేత్రం, చారిత్రాత్మక మైన నేరేడుచర్ల మండలం సోమవరం రెవెన్యూ గ్రామ పరిధిలోని సోమప్ప దేవాలయానికి మహాశివరాత్రి మహోత్సవాల నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించాలని భక్తులు కోరుతున్నారు, మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణ కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పరిసర ప్రాంత దాతల నుండి విరాళాలు సేకరించి నిర్వహిస్తునందున అరకొర నిధులతో పూర్తిస్థాయిలో భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఏర్పాటు చేయలేకపోతున్నారు, గతంలో ఈ ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు సుమారు 40 రోజులపాటు నిర్వహించే వాళ్ళని స్థానికులు తెలుపుతున్నారు, స్థానిక పరిసర ప్రాంత గ్రామాల నుండి కాక నేరేడుచర్ల, మిర్యాలగూడ, పెన్ పహాడ్, గరిడేపల్లి తదితర మండలాల నుండి శివరాత్రి ఉత్సవాల్లో సోమప్ప దేవాలయం లోని భృగు మాలిక సోమేశ్వర స్వామిని దర్శించుకోవడానికి వేలాది భక్తులు బారులు తీరి దర్శించుకుంటారు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని మేళ్లచెరువు శివాలయానికి ఒక కోటి రూపాయలు, గత నెల చివరి వారంలో పాలకీడు మండలంలోని జాన్ పహాడ్ దర్గాలో జరిగిన ఉర్సు ఉత్సవాలకు వక్ఫ్ బోర్డు నుండి30 లక్షల రూపాయలు మంజూరు చేయించారు, అదేవిధంగా సోమప్ప దేవాలయంలో ఈనెల 26న నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలకు కూడా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని ప్రత్యేక నిధులు మంజూరు చేయించి భక్తులకు కావలసిన మోలిక వసతులు కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

# చదువు విద్యార్థి జీవితానికి వెలుగునిస్తుంది

## ఎంపీడీవో వై. శ్రీనివాస్

బీబీనగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



చదువు విద్యార్థుల జీవితానికి వెలుగులో నింపుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో తెల్లవారుజామున అధికారులు, ఉపాధ్యాయులతో కలిసి చదువులో కొంత వెనుకబడిన విద్యార్థుల ఇంటి తలుపు తట్టి విద్యార్థుల చదువులపై తల్లిదండ్రులతో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఇంటి వద్ద ఏ విధంగా చదువుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మల చరణ్ తేజ అనే విద్యార్థికి స్టడీ చైర్ ను అందజేశారు. ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చదువుతో విద్యార్థుల ఆలోచన శక్తి వృద్ధి చెందడంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి పి. లింగారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి ఉమాదేవి, ప్రభావతి, శ్రీధర్ రావు, బాలరాజు, హరిప్రసాద్, శోభారాణి, రాజేశ్వరి, కవిత, విజయలక్ష్మి, శైలజ తదితరులు ఉన్నారు.

# అతుకుల బొంత గతుకుల రోడ్డు

## ఆదమరిస్తే అనంత లోకాల కే

మోత్కూర్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త.



నిత్యం ప్రయాణికులు రద్దీగా తిరిగే ప్రధాన రహదారి అయిన మోత్కూర్ మున్సిపాలిటీ నుండి జామ చెట్ల బావి కొండాపురం రామారం వెళ్లే రోడ్డు అతుకుల బొంతగా గతుకుల రోడ్డు గా మారింది దశాబ్దాలు మారుతున్న కొండాపురం జామ చెట్ల బావి గుండాల మండలం రామార ము సారగండ్లగూడెం అంబాల గ్రామ ప్రజల తలరాతలు మాత్రం మారడం లేదు గ్రామంలోకి ఏ ప్రజాప్రతినిధి వచ్చిన నిత్యం ప్రాణగండం గా మారిన రోడ్డును పక్కా బీటీ రోడ్డు గా మార్చాలని ఎన్ని మార్లు మొరపెట్టుకున్న గత ప్రభుత్వం గానీ ఈ ప్రభుత్వం గానీ కరుణించే నాధుడు కరువయ్యారు అడుగు తీసి అడుగు వేయాలన్న కుటుంబ సమేతంగా వాహనంపై ప్రయాణించాలన్న పరమ చెత్తగా ఈ రోడ్డు తయారై నిత్యం అనేక ప్రమాదాలకు నిలయంగా మారింది ఇదే విషయంపై గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన నేతలకు జామ చెట్ల బావి కొండాపురం రామారం అంబాల సారగండ్లగూడెం గ్రామ ప్రజానీకం తమ గోడును వెల్లబోసుకున్న ఏండ్లు గడుస్తున్న తీరని సమస్యగా మిగిలిపోయింది పాలకులు ఎవరు వచ్చినా రోడ్డుపైన మట్టి పోసి బిల్లులు డ్రా చేసుకొని ప్రజలను మభ్య పెట్టారు తప్ప ఎవరు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేయకపోవడం గ్రామ ప్రజలు తీవ్రంగా తప్పు పట్టారు రోడ్డు సమస్యను పరిష్కరించి పల్లె ప్రజానీకం కష్టాలు తీర్చే రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మోత్కూరు మండలం పర్యటనతోనైనా రోడ్డు సమస్యలు పరిష్కారం అవుతాయని కొండంత ఆశతో గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్నారు ఈ సమస్యను పరిష్కరించి ప్రజానీకానికి ఈ ప్రాంత నాయకులు జిల్లా మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఏ మేరకు సమస్య పరిష్కరిస్తారో వేచి చూడాల్సిందే

# సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండల మాల మహానాడు కమిటీ ఆద్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి ఏకపక్ష నిర్ణయాలను నిరసిస్తూ గురువారం సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో రాస్తారోకో నిర్వహించిన అనంతరం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే మాలల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మల్లేశం, శంకరయ్య, గాలయ్య, నర్సింహా, సతీష్ తదితరులున్నారు.

# రబి సీజన్ కు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి

## సివిల్ సప్లై కమిషనర్ :చౌహాన్

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:

వచ్చే రబీ సీజన్ కు యాక్షన్ ప్లాన్ మీద సివిల్ సప్లై కమిషనర్ డి.ఎస్ చౌహాన్ జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వచ్చే వాన కాలం కు సంబంధించి సిద్ధంగా ఉండాలని, కావలసిన ఎక్విప్మెంట్ గురించి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ గురించి,రైస్ మిల్లుల పరిమితి గురించి, ప్యాడి క్లీనర్ ల వంటి వాటి పై కూలంకషంగా సమీక్షించడం జరిగింది. అదే విధంగా ఖరీఫ్ (202425) రబీ (202324) సీజన్ లకు సంబంధించినటి వంటి దిలీళి ను , నీది। కు సంబంధించిన క్లెయిమ్స్ పై సమీక్షించడం జరిగింది.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి.యం సివిల్ సప్లై, దీదిలీవీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి పాల్గొన్నారు.



## యూరియా విక్రయాలలో పారదర్శకతను పాటించాలి

### -మిర్యాలగూడ ఏడిఏ భూక్యా దేవ్‌సింగ్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త*



ప్రస్తుత యాసంగి సీజన్‌లో సాగు చేస్తున్న వరి పంటకు అవసరమైన యూరియా నిలువలు అందుబాటులో ఉన్నాయని, వాటినిగరిష్ట ధరలకు విక్రయించాలని మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు భూక్యా దేవ్‌సింగ్ అన్నారు. గురువారం మండలంలోనిప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, పలు ప్రైవేట్ ఎరువుల దుకాణాలను సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుత యాసంగి సీజన్‌కు సహకార సంఘాల ద్వారా 4173 మెట్రిక్ టన్నులు, రిటైల్ దుకాణాలద్వారా 1939 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు విక్రయించడం జరిగిందన్నారు. యూరియాను గరిష్ట ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రస్తుత వాతావరణంలో మంచు అధికంగా ఉన్నందున పంట పొలాల ఎదుగుదల తక్కువగాఉందని, అలాంటి పంట పొలాల ఎదుగుదలకు మల్టీ న్యూట్రేషన్ పిచికారి చేయాలన్నారు. అధికంగా యూరియా వినియోగం వల్ల పంటలు రోగాల భారిన పడడమే కాకుండా దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. అయన వెంట మండల వ్యవసాయాధికారి దీరావత్ సైదానాయక్, ఎఇఓ షఫీలున్నారు.

## మాడుగులపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

*మాడుగులపల్లి, ఫిబ్రవరి 06 ప్రభాత వార్త*



.జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమం లో భాగంగా, మాడుగులపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలను గురువారం నాడు, సేవంత్ డే పాఠశాల నందు ఎస్ ఐ కృష్ణయ్య ప్రారంభించారు.ఇందులో భాగంగా మొదటి రోజు మొత్తం ఆరు టిములు, ఇందుగుల, కన్నెకల్, చిరుమర్తి, పోరెడ్డి గూడెం, నారాయణ పురం, మాలగూడెం టిములు పాల్గొన్నట్లు, పి డి రవీందర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ ఎస్ ఐ జాఫర్, పి సి సుదర్శన్, పి సి ఆసిఫా, ఎచ్ జి శంకర్, సేవంత్ డే పాఠశాల ప్రిన్సిపాల్ పీటర్సన్ లు పాల్గొన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న వారికి మొదటి బహుమతి 5000 రూపాయలు, ద్వితీయ బహుమతి 2500,త్రుతీయా బహుమతి 1500 రూపాయలను అందచేయనున్నారు, ఇందులో గెలుపొందిన వారు జిల్లా స్థాయి లో పాల్గొనాల్సి ఉన్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## తేనెటీగల పెంపకం ద్వారా స్వయం ఉపాధి

*మాడుగులపల్లి, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త*



.గ్రామీణ స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన చేనేత హస్త కళలు, ఆహార ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం ద్వారా,( డి ఆర్ డి ఏ ) సహకారం తో, తేనే ఉత్పత్తులను, ఆర్గానిక్ కొత్తిమీర పెంపకం చేస్తున్న, ఆగమోత్కూర్ గ్రామానికి చెందిన అందెం నాగమణి, బీ కీపింగ్ ట్రైనింగ్ ను, (కే వి కే )కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి నందు శిక్షణ పొంది, అక్షయ గ్రీన్ నర్సరీ, తేనే పరిశ్రమ పేరుతో, తేనే ఉత్పత్తులను తయారు చేస్తూ,, తోటి మహిళలకు నాగమని ని, పలువురు అధికారులు ప్రశంసించినట్లు, తెలిపారు, మాడుగులపల్లి మండల కేంద్రం పోలీస్ స్టేషన్ ప్రక్కన, స్థలం నకు అద్దె చెల్లిస్తూ, బీ కీపింగ్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్న నాకు బ్యాంక్ ల ద్వారా సబ్సిడీ తో కూడిన ఋణం మంజూరి చేసినట్లయితే మరింత ప్రోత్సాహం తో ఆర్గానిక్ ఆహారపు ఉత్పత్తులను తయారు చేస్తానని తెలిపారు.

## యువత సన్మార్గంలో పయనించాలి

*. త్రిపురారం. ప్రభాతవార్త:*



సమాజ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, దానిని గుర్తించకుండా సెల్ ఫోనే సర్వస్వమం టూ పెడదారి లో పయనిస్తున్న యువతను సన్మార్గంలో నడిపి ం చే లా చేయడమే మిషన్ పరివర్తన్ లక్ష్యమని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ అధికారి వినూత్న ఆలోచనతో ప్రవేశపెట్టిన మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ క్రీడా పోటీలను ఎస్ ఐ వై.ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత సామాజిక మార్పు కొరకు వినూత్న కార్యక్రమాలతో పాటు సామాజిక స్పృహతో సమాజాన్ని చైతన్య పరిచే విధంగా సమాజ సేవా కార్యక్రమాలు చేపట్ట లన్నారు. ఔ త్సాహికులైన విద్యార్థులు, యువత ఈ కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలన్నారు. ఎస్ ఐ వై.ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు, సమయం విలువ తెలుసుకొని సెల్ ఫో న్ వినియోగా న్ని తగ్గించుకొని విజ్ఞానా న్ని అందించే పుస్తక పఠనం తో విద్యార్థి దశలోనే తమ భవిష్యత్ కార్యాచరణ కనుకనుగుణంగా ప్రణాళికల ను రూపొందించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహిస్తున్న ఈ క్రీడల్లో విజేత లై న వారు డివిజన్ స్థాయిలో, డివిజన్ స్థాయిలో గెలుపొందిన వారు జిల్లాస్థాయిలో పాల్గొనవచ్చు న్నారు. వివిధ పాఠశాల విద్యార్థులతో సహాపది జ ట్లు పాల్గొన్న ఈ క్రీడలు ఈనెల 7తో ముగుస్తాయన్నారు. క్రీడలలో గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా రవికుమార్ యాదవ్, పి ఈ టీ లు మజ్జిగపు కరుణాకర్ రెడ్డి, ఏడుకొండలు, లలిత, రవీందర్ రెడ్డి ఉపాధ్యాయులు పులిజాల విష్ణుకుమార్ తదితరులున్నారు.

## పదవ తరగతి విద్యార్థుల ఇంటికి ఉపాధ్యాయ బృందం

*రాజాపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త*

జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలతో గురువారం రాజపేట మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల పరిధిలోని విద్యార్థుల ఇంటి వద్దకు గురువారం ఉదయం ఉపాధ్యాయ బృందం వెళ్లి విద్యార్థి ఇంటి వద్ద విద్యాభ్యాసన పరిశీలన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మండలంలోని 13 ఉన్నత పాఠశాల పరిధిలోని పదవ తరగతి విద్యార్థుల ఇంటి వద్దకు ప్రధానోపాధ్యాయులతో కలిసి ఉపాధ్యాయ బృందం వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులకు మానసిక ధైర్యాన్ని అందజేశారు. ఎంఈఓ చందా రమేష్ పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది.

## మృతురాలి కుటుంబానికి బొడ్డు భాస్కర్ సాయం

*రాజపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త*



రాజపేట మండలం కుర్రారం గ్రామంలో గంపల లచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందగా గురువారం కుటుంబానికి బీఆర్ఎస్ యువజన నాయకులు బొడ్డు భాస్కర్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో నీల నరసయ్య, ఎర్రగుంట అనిల్, మాచర్ల వెంకటేష్, సోలిపురం గోపాల్, వల్లూరు రామ నర్సయ్య, వల్లూరి నర్సయ్య, వల్లూరి సంజీవ, ఏలూరు సిద్దయ్య, ఎర్రగుంట నరసయ్య, ఎర్రగుంట రమేష్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## బీఆర్ఎస్ చేరిన మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్

*బీబీనగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:*



మండలంలోని రాయరావుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ యర్కల కృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీని వీడి గురువారం బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అసమర్ధ పాలన, అమలు కాని హామీలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూడలేక కాంగ్రెస్ పార్టీని వీడి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ సూచన మేరకు సింగిల్ విండో డైరెక్టర్ సంకూరి నాగరాజు, మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు యర్కల జ్యోతి నాగరాజు, యర్కల సత్యనారాయణ, రంగోల సత్యనారాయణ, బీఆర్ఎస్ చీనాల నరసింహ్మా, బండా అశోక్, సురేష్, కోట్ల పేంటేష్, కూకుట్ల పల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

### -జిల్లా ఎస్ఎఫ్ఐ మహాసభలను విజయవంతం చేయాలి

### -జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి అధ్వానంగా మారిందని, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులసమస్యలను పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. గురువారం మహాసభల కరపత్రాలను మిర్యాలగూడ డివిజన్ కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూఈనెల 17,18 తేదీల్లో జరిగే ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా 45వ మహాసభలను విజయవంతం చేయాలన్నారు. విద్యారంగ సమస్యలనుపరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, విద్యార్థులకు గత మూడేళ్లుగా స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయంబర్స్‌మెంట్ రాకపోవడంతోతీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి సమస్యలను పరిష్కరించాలని, లేనట్లయితే అందోళన చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జగన్‌నాయక్, సైదా, ప్రసన్న, వీరన్న, సంపత్, మణి, అనిల్, అఖిల్, బన్నీ తదితరులు పాల్గొన్నారు

## లక్షా 40వేల అర్థిక సహాయం చేసిన విద్యుత్ ఉద్యోగులు

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త*



వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం గ్రామంలో ఇటీవల విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందిన మోదుగు వెంకట్‌రెడ్డి కుటుంబానికి విద్యుత్ ఉద్యోగులు సేకరి ంచిన లక్షా 40వేల నగదును గురువారం మిర్యాలగూడ డిఈ శ్రీనివాససుధీర్‌కుమార్ చేతులమీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏడిఈ రవీందర్‌రెడ్డి, ఎఈ నాగరాజు, సబ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, లైన్‌మెన్ శ్రీధర్‌రెడ్డి,చిరంజీవి, లచ్చయ్య, గోపాల్‌రెడ్డి, కాంట్రాక్టర్ గుండా శ్రీనివాస్, గ్రామస్తులు ప్రభాకర్‌రెడ్డి, శ్రీఇనవాస్‌రెడ్డి,బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ కులగణన భారత దేశానికే ఆదర్శం

## రాష్ట్రంలో బిసిలకు రాజ్యాంగ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కృషి - మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణుల క్షీరాభిషేకం



హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

భారతదేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన బిసి కులగణన దేశానికి, మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు అన్నారు. భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి కులగణన జాబితా అసెంబ్లీలో ఆమోదించి ప్రజల ముందుంచడంలో చేసిన కృషి గొప్పదని ఆయన అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బిసి కులగణనను హర్షిస్తూ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి నాయకులతో కలిసి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని మరోసారి బిసి కులగణనతో చరిత్ర సృష్టించిన విషయాన్ని గమనించాలన్నారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు అనేక సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాలు, చట్ట సభలలోఅవకాశాలు కల్పించే దిశగా ముందుకు సాగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి.అజీజ్ పాషా,జక్కుల మల్లయ్య,జక్కులనరేందర్,సమ్మెట సుబ్బరాజు,బెల్లంకొండ శ్రీనివాస్,జక్కుల శంభయ్య,మోదాల సైదులు,తేజావత్ రాజానాయక్,అమర్‌నాద్‌రెడ్డి,గంజి శివ,పల్లపు వెంకటేశ్వర్లు,కంకణాల పుల్లయ్య, ముస్తాఫా,బొడ్డు గోవిందరావు, సైదులు,కొత్తూరు క్రాంతికుమార్,తెప్పని యలమంద పాల్గొన్నారు.

# సీబీఎస్ఈ అనుమతి పొందిన గ్రీన్ ఫుడ్ పాఠశాల

## స్కూల్ చైర్మన్ తుమ్మ లూర్దు మర్రెడ్డి, డైరెక్టర్ సరిత



హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ పట్టణంలోని గ్రీన్ ఫుడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ( సీబీఎస్ఈ ) ద్వారా అనుమతి లభించిందని ఇది తమకు చారిత్రాత్మకమైన విషయమని పాఠశాల చైర్మన్ తుమ్మ లూర్దు మర్రెడ్డి, డైరెక్టర్ సరితలు అన్నారు. గురువారం సీబీఎస్ఈ గుర్తింపు పొందిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ నుండి సెకండరీ ఎడ్యుకేషన్ వరకు గ్రీన్ ఫుడ్ పాఠశాల సీబీఎస్ ఈ కింద గుర్తింపు పొందడం జరిగిందన్నారు. పాఠశాలకు పూర్తిస్థాయి సొంతభవనాలతో పాటు అధునాతనమైన లేబరేటరీలు, పూర్తి స్థాయి కంప్యూటర్ వ్యవస్థ సిబిఎస్ఈకి అవసరమైన అన్ని మౌలిక వసతులు, అత్యున్నతమైన బోధన వసతులు, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య బోధన సిబ్బందితో ఈ గుర్తింపు లభించడం జరిగిందన్నారు. సీబీ ఎస్ఈ గుర్తింపుతో ఈ ప్రాంత విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలు, అత్యున్నత స్థాయి విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు. ఈ విషయంలో సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పెద్దలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎన్.సి.ఈ.ఆర్.టి సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ద్వారా సీబీఎస్ఈ గుర్తింపు పొందిన పాఠశాల యాజమాన్యాన్ని పలువురు ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏవి కృష్ణారావు, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించాలి

గరిడేపల్లి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :



వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థులను గెలిపించాలని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో గురువారం జరిగిన సిపిఐ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు స్థానిక సంస్థల ఎన్నికలు ఎంతో ప్రధానమైనవి అని అటువంటి ఎన్నికల్లో సరైన అభ్యర్థులను ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. నిరంతరం ప్రజల పక్షాన నిలిచి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే సిపిఐ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థులను స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఎన్నుకోవాలని ఆయన కోరారు. ప్రజల మధ్యన ఉండి ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న సిపిఐ పార్టీ కార్యకర్తలను ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా గెలిపించాలని ఆయన కోరారు. ఓట్ల కోసం సీట్ల కోసం కాకుండా ప్రజల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే సిపిఐ పార్టీ మాత్రమే నని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే నిస్వార్థంగా పనిచేసే కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను ఎంపిటీసీలుగా సర్పంచులుగా ప్రజలు గెలిపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎల్ల అంజన్ రెడ్డి, కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, వంగ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధి నివారణకు కృషి

హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి6, ప్రభాతవార్త:



మండల పరిధిలో క్షయ వ్యాధి నివారణకు కృషి చేస్తున్నట్లు లింగగిరి పిఎచ్ సి మెడికల్ ఆఫీసర్ వేణుగోపాల్ నాయక్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని వేపల సింగారం గ్రామంలో నిక్షయ్ శివిర్ క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షల క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఏడు హెల్త్ సబ్ సెంటర్ లలో క్షయ వ్యాధి నివారణకు వంద రోజుల పాటు నిక్షయ్ శివిర్ క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ క్యాంపుల ద్వారా టి బి లక్షణాలు ఉన్న అనుమానితులు వారి కుటుంబసభ్యులకు346 గురికి తెమడ పరీక్షలు,70 మందికి సైట్ టీబీ టెస్టు, 107 గురికి ఎక్స్ రే పరీక్షలు చేసినట్లు తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయినవారు కోలుకోవడానికి నెలకు 800 రూపాయల విలువగల నిక్షయ్ మిత్ర కిట్ లు అందించినట్లు చెప్పారు. రోగి పూర్తిగా కోలుకొనేంత వరకు ఆరోగ్య సిబ్బంది వారి ఇళ్లకు వెళ్ళి సలహాలు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. క్షయ రోగి మందులు వాడకుండా నిర్లక్ష్యం వ్యవహరించి నట్లయితే రోగి పరిసర ప్రాంతంలో ఏడాదికి 12 నుంచి 15 మందికి వ్యాధిని వ్యాప్తి చేసే అవకాశం ఉన్నదని చెప్పారు. ఎవరికైనా రోగ లక్షణాలు ఉండి పరీక్షలు చేయించు కోవడానికి ఇబ్బంది పడుతుంటే సమీప ఆరోగ్య సిబ్బంది కి,ఆశా కార్యకర్తలకు ప్రజలు సమాచారం అందించాలని కోరారు . ఈ కార్యక్రమంలో సిఎచ్ వో పద్మ, పిహెచ్ఎన్ నూర్జహాన్, సూపర్ వైజర్ పద్మ, ల్యాబ్ టెక్నీషియన్ గుడెపు రమేష్ , మమత, ఇందిరాల రామకృష్ణ, శ్రీనివాస్, సావిత్రి , స్వరూప, విజయ్ కుమార్, వెంకన్న ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హుజూర్ నగర్ వార్త

# ఘనంగా సాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్లచెరువు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవ కార్యక్రమాలు,పంచామృత అభిషేకములు, హారతులు, దత్తాత్రేయస్వామివారికి సహస్రనామ అర్చనలు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివ ధనుంజయశర్మ,సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మానవ ప్రగతిలో సైన్స్ పాత్ర గొప్పది

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



మానవ ప్రగతిపథంలో సైన్స్ పాత్ర గొప్పదని జన విజ్ఞానవేదిక నాయకుడు పి.వి.దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రియదర్శినీ జూనియర్ కళాశాలలో సైన్స్ వారోత్సవాల్లో భాగంగా చార్లెస్ డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం ఆవశ్యకత అనే అంశంపై జరిగిన సెమినార్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన వైఖరి పెరగాలని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో ప్రగతిని సైన్స్ ద్వారానే సాధించినట్లు ఆయన తెలిపారు.అసలు మానవ జీవన పరిణామక్రమం ఎలా జరిగింది. ఏక కణజీవి నుంచి మానవుని పుట్టుక మొదలైన అంశాలను విద్యార్థులకు ఈ సందర్భంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రియదర్శినీ విద్యా సంస్థల చైర్మన్ పశ్య శ్రీనివాసరెడ్డి,జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు,కళాశాల అధ్యాపకులు బాల సైదులు,జక్కుల రమేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయరంగం, సంక్షేమరంగాలకు నిధులు కేటాయింపులు పెంచాలి

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ రంగం,సంక్షేమ రంగాలకు అవసరమైన నిధులు కేటాయింపులు పెంచాలని సిపిఐ (ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు.గురువారం జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ రైతుల వ్యవసాయ రంగానికి సంబంధించి ఎరువుల సబ్సిడీ 4 వేల కోట్లు, ఫసల్ భీమాకు 3 వేల కోట్ల రూపాయలు గతం కంటే కోత పెట్టడం సరైంది కాదన్నారు. గ్రామీణాభివృద్ధి,సంక్షేమ రంగాలకు నిధులు కేటాయింపులు తగ్గించి, కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ప్రోత్సాహకాలు అందించే విధంగా బడ్జెట్ రూపొందించడం అన్యాయమన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. రేపాకుల వీరస్వామి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,వట్టెపు సైదులు,పట్టణ కమిటీ సభ్యులు శీలం శ్రీను తుమ్మ కొమ్ము యోనా,చిన్నం వీర మల్లు,తురక వీరయ్య,పాశం వెంకటనారాయణ,నర్సింగ్ లింగమ్మ,ఇందిరాల త్రివేణి, శీలం వెంకన్న,ముషిని శంభయ్య చింతకాయల పర్వతాలు,పాశం వీరబాబు,దుగ్గి వేణు,మీసాల వీరబాబు, గణపవరపు శ్రీను కిషోర్,ఇంటి తిరుపయ్య తదితరులు పాల్గొన్నారు.



## బిక్షాటనతో నిరసన తెలిపిన రైతు జేపీసీ

*రాజాపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త*

రాజపేట మండలానికి సాగునీరు సాధించేవరకు అఖిలపక్ష ఉద్యమం ఆగదని రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ తెలిసి చెప్పారు. గురువారం నిరసన కార్యక్రమంలో భాగంగా రాజాపేట మండల కేంద్రంలో భిక్షాటన చేపట్టారు. రైతు జేఏసీ జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకులజస్వంత్ ఆధ్వర్యంలో జేఏసీ కో కన్వీనర్ కాయితి బాల్ రెడ్డి అఖిలపక్ష నాయకులతో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల రమేష్ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, గౌరవ అధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, సాధనబోయిన శంకరయ్య, చిగుళ్ల బీరయ్య, నాగపురి పుల్లయ్య,



చలమల్లపల్లి లక్ష్మణ్, రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్, సింగారం మాజీ సర్పంచ్ కరుణాకర్, బోనాల వెంకటయ్య, నీల బిక్షపతి, ఉపేందర్ సింగ్, రైతు డైరెక్టర్ గుర్రం నర్సింలు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వివిధ గ్రామాల మహిళా రైతులు, అనేకమంది రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




# దేవాలయ భూమి రిజిస్ట్రేషన్ నిలిపివేయాలంటూ తహసిల్దార్ కు వినతి

*రాజాపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త*



రాజాపేట మండలం సింగారం గ్రామంలోని అతి పురాతన మహిమాన్విత శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం కు చెందిన భూమి అక్రమ రిజిస్ట్రేషన్ నిలిపివేయాలని కోరుతూ గురువారం గ్రామస్తులు, భక్తులు తహసిల్దార్ దామోదర్ కు వినతి పత్రం అందజేశారు. సింగారం గ్రామానికి చెందిన కడవేరుగు ఉప్పలయ్య గతంలో 171 సర్వే నెంబర్ లోని తనకు సంబంధించిన ఎనిమిదిన్నర గంటల భూమిని అందులో ఉన్న చింత చెట్లను దేవాలయముకు అందజేస్తున్నట్లు 4 ఏప్రిల్ 2006 సంవత్సరంలో తన కుమారులతో సహా బాండ్ పేపర్ పై లిఖితపూర్వకంగా రాసి ఇచ్చినట్లు తెలిపారు. అందుకు సంబంధించిన పూర్తి ఆధారాల కాగితాలను తహసిల్దార్ కు అందజేశారు. దేవాలయానికి దానంగా ఇచ్చిన భూమిని దొంగ చాటుగా ఉప్పలయ్య విక్రయించే ప్రయత్నం చేస్తున్నట్లు అందుకోసం స్లాట్ బుక్ చేసినట్లు వివరించారు. దేవాలయానికి సంబంధించిన భూమిని తాను రిజిస్ట్రేషన్ చేయబోనని హామీ ఇస్తూ వెంటనే విచారణ జరపాలని తహసీల్దార్ దామోదర్ ఆదేశించడంతో ఆర్ఐ నర్సింలు సింగారం గ్రామంలో సంఘటన స్థలానికి వెళ్లి విచారణ సర్వే చేపట్టారు. ఉప్పలయ్య తీరును గ్రామస్తులు తీవ్రంగా ఖండిస్తూ విమర్శిస్తున్నారు.

## పదవ తరగతి విద్యార్థుల మేలుకొలుపు కార్యక్రమం

*తుర్కపల్లి ,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త*



జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల ప్రకారం డిఈఓ కందుల నారాయణ సూచనల మేరకు గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు బోధన చేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులను మేలుకొలిపే కార్యక్రమాన్ని ఉదయం 6 గంటల్లోపు వారి ఇండ్లకు చేరుకొని విద్యార్థుల యొక్క స్టడీ ప్లాన్ గురించి తెలుసుకుంటూ తల్లిదండ్రులకు సూచనలు తెలియజేశారు. రాంపూర్ తండాలోని రమావత్ గౌతం ఇంటికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఝాన్సీ లక్ష్మీబాయి తో ఉపాధ్యాయుడు పలుగుల సతీష్ కుమార్, తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం సాయిరాం ఇంటిని మండల విద్యాధికారి మారతితో కలిసి ఉపాధ్యాయుడు విశ్వేశ్వరరావు, మంచి రోనిమామిళ్ల గ్రామానికి చెందిన తాడికొండ మధు గౌడ్ ఇంటికి ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, బిలియా నాయక్ తండాకు చెందిన భూక్య వెంకటేష్ ఇంటికి ఉపాధ్యాయుడు పెద్ది బిక్షమయ్య, పెద్ద తండా లోని బానోతు శివ నాయక్ ఇంటికి బాశెట్టి విష్ణు, తుర్కపల్లిలోని బండారి భరద్వాజ్ ఇంటికి బండి మధుకర్ ఉపాధ్యాయులతో కలిసి వెళ్లి విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉదయం, సాయంత్రం విధిగా చదివే ప్లాన్ చేసుకోవాలని సూచించారు

# విద్యార్థుల ప్రగతి పరిశీలన

*.ఆలేరు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త*



జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు విద్యార్థి ఇంటివద్ద విద్యాభ్యసన పరిశీలనలో భాగంగా గురువారం ఆలేరు, కొల్లూరు, కొలనుపాక, గొలనుకొండ, శారాజీపేట గ్రామాలలో పదో తరగతి విద్యార్థుల ప్రగతిని అధికారులు పరిశీలించారు. అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, డీఏవో గోపాల్, ఎంఈవో ఎర్ర లక్ష్మి, పదో తరగతి బోధించే ఉపాధ్యాయులు వేకువ జాముననే ఆయా గ్రామాల్లోని పదో తరగతి విద్యార్థుల నివాసాలకు వెళ్లారు. విద్యార్థులతో మాట్లాడారు. వివిధ సబ్జెక్టులలో ప్రగతిని పరిశీలించారు. విద్యార్థులకు ప్రోత్సాహకంగా స్టడీ చైర్లు. ప్యాడ్లు అందజేశారు.

## ఇబ్రహీంపూర్ గ్రామాన్ని సందర్శించిన ఆర్బివిఆర్ఆర్ ఉమెన్స్ కాలేజ్ విద్యార్థులు

*తుర్కపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్, దత్తాయ పల్లి గ్రామాల్లో ఆర్ బి వి ఆర్ ఆర్ ఉమెన్స్ కాలేజ్ విద్యార్థులు గురువారం సందర్శించారు. వన్డే హౌట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా గ్రామ ంలోని రైతులకు, ప్రజలకు సృజనాత్మక ఆలోచనల గురించి అవగాహన కార్యక్రమాన్ని అనిలజ బూసి రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్, అండ్ ఐ ఐ సి ఆధ్వర్యంలో నిర్వహించారు. కావ్య ,శ్రావణి లు అరటి తోటల వలన అనేక ప్రయోజనాలు కలవని వాటి ఉపయోగాల గురించి వివరించారు. గాయత్రి, శోభారాణి, భూమి, హరిత లు సేంద్రియ ఎరువు ఆవు పేడతో తయారు చేయు విధానాన్ని వివరించారు. జ్యోత్న ,అఖిల, సాధన, మనోజ్ఞ లు తేనెటీగల పెంపకం, తేనెను సేకరించి దాని వలన కలిగే ఉపాధి అవకాశాలను, మహిళలకు మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు. హేమ కుంకుడుకాయ, ఆముదాలు అలోవెరా జెల్ ను ఉపయోగించి రసాయనిక రహిత షాంపూల ఉత్పత్తి గురించి వివరించారు. వర్షిక, తృప్తి ,చందన, హర్షిత లు సోషల్ మీడియా అప్లికేషన్ గురించి గ్రామస్తులకు వివరించారు

# 10వ తరగతిలోని సీ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక చొరవ

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*





యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలతో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న సీ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక చొరవ తీసుకుని ఉత్తీర్ణత శాతం దిశగా కృషి చేయాలనే ఆదేశం మేరకు గురువారం మండల స్థాయి అధికారులు మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినుల ఇండ్లకు ఉదయం తెల్లవారుజామున 5 గంటలకు వెళ్ళి పరీక్షలు ఏ విధంగా సన్నద్ధం అవుతున్నారో తెలుసుకున్నారు. విద్యార్థినిల సందేహాలను నివృత్తి చేసి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ (ఎంఎస్ఓ) ఏ.సబితా, బాలికల హస్టల్ వార్డెన్ సోని, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.నిర్మల, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సబీరాబేగం, ఉపాధ్యాయులు బీబీ, బాలభవాని, నాగలక్ష్మి, మంజుల, రజియా, సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు ఉన్నత చదువుల పైనే

### మండల ప్రత్యేక అధికారి శ్రీధర్

*మోటకొండూర్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త*



విద్యార్థుల భవిష్యత్తు ఉన్నత చదువుల పైనే ఉంటుందని విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మోటకొండూర్ ప్రత్యేక అధికారి శ్రీధర్ అన్నారు.ఆయన గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో మండల కేంద్రంలో 5 గంటలకే పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల ఇంటికెళ్లి తలుపుతట్టారు .విద్యార్థుల ఇంటి వద్ద విద్యాభ్యాసన యొక్క ప్రగతిని పరిశీలించి మెరుగైన విద్య కోసం ఉపాధ్యాయుల సలహాలు ,సూచనలు పాటించి టాప్ ర్యాంకులు సాదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిర, సబ్ రిజిస్టర్ తహసిల్దార్ వి నాగదివ్య, విద్యార్థులు యం డి ఇర్ఫాన్, పి.మానస, ఉపాధ్యాయులు బి ప్రభాకర్ రెడ్డి, వై రాజశేఖర్ రెడ్డి, ఎ దుర్గాప్రసాద్ అనంతరం ఎస్సీ బాలుర హాస్టల్లో, జ్యోతిబా పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసి పరీక్ష ప్యాడ్ లను అందజేశారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

.నూతనకల్.. ఫిబ్రవరి 6 ప్రభాతవార్త.

.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎం హెచ్ఓ గాజుల చంద్రశేఖర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని రకాల రికార్డ్స్ ను తనిఖీ చేశారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, క్యాన్సర్ కేసుల వివరాలను, అభా కార్డ్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈనెలలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు అందేలా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఓఎన్ సిడి, మండల వైద్యాధికారి ఆశ్రిత రెడ్డి, సిహెచ్ఓ చరణ్ నాయక్, ఎస్ ఓ వీరయ్య, హెచ్



ఇ ఓ సాంబశివరావు, పిహెచ్ఎన్ తారమ్మ, హెచ్ ఎస్ చిన్ని, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 1200 కేజీల నల్ల బెల్లం 350 కిలోల పటిక స్వాధీనం

తుంగతుర్తి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

నల్లబెల్లం. పటిక అక్రమంగా బొల్లోరో వాహనంలో తరలిస్తుండగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసిన సంఘటన తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ రాకేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎక్సైజ్ ఇన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆదేశాల ప్రకారం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ బి సంతోష్ ఆధ్వర్యంలో సారా నిర్మూలల్లో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు అందులో భాగంగానే గురువారం ఉదయం తిరుమలగిరి మండలంలోని వెలిశాల ఎక్స్ రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానంగా వచ్చిన బొల్లోరు వాహనం తనిఖీ చేయగా అందులో నిషిద్ధ 1200 కేజీల నల్ల బెల్లం. 350 కేజీల పటిక తరలిస్తుండగా పట్టుకొని స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు



తెలిపారు. వాహన డ్రైవర్ నవావత్. సాహు. కర్నాలకుంట తండకు చెందిన గుగులోతు యాకన్న ను అదుపులోకి తీసుకోగా నవీన్ అనే వ్యక్తి పరారయ్యాడని తెలిపారు. ఈ మేరకు వీరిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేసుకొని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు ఈ తనిఖీల్లో ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై పి గోపాల్. హెడ్ కానిస్టేబుల్స్ అప్సర్. అయూబ్ తో పాటు కానిస్టేబుళ్లు బ్రహ్మం. ప్రశాంత్. మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# నిందుతులను కఠినంగా శిక్షించాలికుటుంబానికి రక్షణ కల్పించండి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



ఇటీవల హత్యగావించబడిన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. గురువారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ అలాగే సభ్యులు బంటి ఇంటికి వెళ్ళి బంటి భార్య బార్గవి, తండ్రి బిక్షమం ,అక్క శ్వేత, బావ నరేష్ లను పరమర్శించి మనో ధైర్యం కల్పించారు. బంటి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టరెట్ కు వెళ్ళి బంటి హత్య కేసు పురోగతి పై చర్చించారు. బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని అలాగే భాధితులకి త్వరగా న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. కేసు వెనక్కి తీసుకుంటే రెండు కోట్ల రూపాయలు ఇస్తామని లేకపోతే చంపేస్తామని బెదిరిస్తున్నారని బాధితులు కమిషన్ చైర్మన్ కి చెప్పగా హత్యలో పాల్గొన్న నిందితులను, బెదిరింపులకు పాల్పడుతున్న దుండగులను గుర్తించి తక్షణమే అరెస్టు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఆరుగురు నిందితులను అరెస్టు చెశామని మిగతవారిని సైతం అరెస్టు చెస్తామని అదనపు ఎస్పీ, డిఎస్ పి వివరించారు. బాదిత కుటుంబానికి నాలుగు లక్షల నష్టపరిహారం చెల్లించామని కలెక్టర్ వివరించారు. కుటుంబాన్ని పూర్తి స్థాయిలో అదుకోవాలని చట్టం ప్రకారం నిత్యావసర సరుకులు తక్షణ సహాయం అందజేయాలని, పెన్షన్ ,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, అయిదు ఎకరాల భూ పంపిణీ చెయాలని, ఉద్యోగం ఇవ్వాలని చైర్మన్ కలెక్టర్ ని అదెశించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా డివియంసి సమావేశం జరపాలని, ప్రతి నెల చివరన పౌర హక్కుల దినోత్సవం జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు, ఆర్డిఓ వేణు మాధవ్ ,ఎస్సీ సంక్షేమ అధికారి లత, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యలో రాణించాలి

తుంగతుర్తి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త,

విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచిస్థాయికి చేరుకోవాలని మండల విద్యాధికారి బోయి నీ లింగయ్య అన్నారు. వెంపటి గ్రామానికి చెందిన సుదగాని కనకయ్య పదవ వర్ధంతి సందర్భంగా తన తమ్ముడి జ్ఞాపకార్థం రిటైర్డ్ ఉపాధ్యాయులు సుదగాని రాజయ్య.. దంపతులు ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట రామనర్సమ్మ రూ.20 వేల విలువచేసే నోటు పుస్తకాలు, పలకలను మండల పరిధిలోని వెంపటి మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎంఈఓ బోయిన లింగయ్య, వెంపటి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మేడబోయిన శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని దానికి కులం, మతం, జాతి



అనే తేడాలు ఉండవని విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సుదగాని రాజయ్య మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం తన సోదరుని వర్ధంతి సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధి కోసం తోడ్పాటునందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య, మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు, గట్టు మాధవి, బందారు భవాని, నిమ్మరబోయిన నవీన, జీడి అనిల్ కుమార్, మిట్ట గడుపుల విక్రం, రమాదేవి, మంజుల తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నాగారం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో మాదిగల ఏబిసిడి వర్గీకరణ ఆమోదం తెలుపుతూ సర్వేలో బి సి ల జనాభా 42 శాతం గా గుర్తిస్తూ ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగరం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మండల అధ్యక్షులు తోడుసు లింగయ్య కన్నెబోయిన వెంకట బిక్షం జాజుల వీరయ్య కొండ మల్లేష్ నాతి వీరమల్లు అనంతల వెంకటయ్య పానుగంటి నరసింహారెడ్డి భయ్యం వెంకన్న మంగదుడ్ల దశరథ పాల్వాయి పరశురాములు జాన్ వెస్లీ భాను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వలి ఉపాధ్యక్షులు దేవరకొండ కృష్ణ ఆకారపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# సీఎంను కలిసిన ఏపూరి సోమన్న

తిరుమలగిరి ఫిబ్రవరి ప్రభాతవార్త



ప్రజాయుద్ధనౌక ఏపూరి సోమన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం రోజు కలిశారు ఈ సందర్భంగా ఆయన ఎస్సీలకు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదింప చ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభ ుత్వం ప్రజల పక్షాన ఉంటూ ప్రజలకు ఇచ్చిన అహమీలను ఒక్కొక్కటిగా నెర ఆ యన తెలిపారు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చి రాష్ట్రంలో పేదల ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయన తెలిపారు. అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గంలోని అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు.

# రాజపేటలో విద్యార్థికి ఇంటి వద్ద విద్యాభ్యాసన పరిశీలన

రాజపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు లతో గురువారం ఉదయం తహసిల్దార్ దామోదర్, ఎంపీడీవో నాగవేణిలు విద్యార్థి ఇంటి వద్ద విద్యాభ్యాసన పరిశీలన కార్యక్రమంలో పాల్గొనా న్రు. గురువారం వేకువ జామున తహసిల్దార్ దామోదర్ చల్లూరు గ్రామంలో దేవేందర్ అనే పదవ తరగతి విద్యార్థి ఇంటికి వెళ్లి ఆయనతో మాట్లాడారు. తల్లిదండ్రులతో మాట్లాడి ఇష్టంతో చదువుతూ ఎస్ఎస్సి పరీక్షలో ఉత్తమ ఫలితం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. వసంత, ఉపాధ్యాయ బృందం హిందీ పండిట్ కటకం నాందేవ్, గణిత ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, సోషల్ ఉపాధ్యాయులు సుశీల్ తదితరులు ఉన్నారు. పదవ తరగతిలో విద్యార్థుల సంఖ్య విద్యలో వారి పరిస్థితి తహసిల్దార్ అడిగి తెలుసుకుని నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉత్తమ ఫలితాలు రాబట్టాలని కోరారు. అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. బేగంపేట గ్రామంలో ఆవుల రాజేష్ ఇంటికి వేకువజామున వెళ్లిన ఎంపీడీవో నాగవేణి విద్యార్థి నైపుణ్యం పరిశీలించారు. ఉత్తమ ర్యాంకు పొంది బంగారు భవిష్యత్తు కి బాటలు వేసుకోవాలని కోరారు. ఎస్ఎస్సి పరీక్షలు సమీపిస్తుండడంతో మనోధైర్యంగా ఉండాలని ఎలాంటి జంకు లేకుండా పరీక్షలు రాయాలన్నారు.

# రఘునాథపురం ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

రాజాపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

రాజాపేట మండలం రఘు నాథపురం ఉన్నత పాఠశాలలో గురువారం



స్వప రిపాలన దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రధ ాన ోపాధ్యాయులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఒక వ్యవస్థ పని చేయడానికి కావలసిన అనేక విషయాలను గూర్చి స్వపారి పాలన దినోత్సవం త ెలుపనుందన్నారు. ప్రధానోపాధ్యాయురాలిగా డీ. సౌజన్య, డిఈఓగా అఖిల, కలెక్టర్ గా లిప్సిక్ ఎమ్మెల్యేగా యూనిస్ బాబా, జెడ్పి చైర్మన్ గా విశాల్, సర్పంచ్ గా బింగి సాయి తేజ లతోపాటు పలువురు ఉపాధ్యాయులుగా బోధనేతర సిబ్బందిగా చక్కగా వ్యవహరించారు. న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు వ్యవహరించినట్లు చెప్పారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగింది. సపరిపాలన దినోత్సవం సందర్భంగా పాల్గొన్న వారినందరిని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా చూడాలి అధికారులు రైతు మేలు కోరాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)




నకిలీ విత్తన కంపెనీల నుండి రైతులను కాపాడుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, కమిషన్ సభ్యులు నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన పెన్ పహాడ్ మండలం పొట్లపహాడ్ గ్రామ రైతులు పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ గరిడేపల్లి మండలం గడ్డిపల్లి లోని వెంకటసాయి సీడ్స్ వారి నుండి కొనుగోలు చేసిన సిరి 101,కావేరి సింట్లు అనే రకానికి చెందిన వరి విత్తనాలు నాటు పెట్టిన 40 రోజులకే ఈనటం మొదలు అయిందని ఇట్టి విషయం రాష్ట్ర వ్యవసాయ కమిషన్ దృష్టికి రావటంతో వరి నాటు పెట్టిన 75 రోజుల తర్వాతనే ఈనటం మొదలు అవుతుంది కానీ 40 రోజులకే ఈనటం ఏంటి అని తెలుసుకునేందుకే వ్యవసాయ కమిషన్ సభ్యులతో కలిసి క్షేత్ర స్థాయి లో పర్యటించామని తెలిపారు.భాధిత రైతులు సంబంధిత కంపెనీ వారితో మాట్లాడగా వాతావరణం వల్ల ఇలా జరిగిందని అంటున్నారని వారు మాతో తెలిపారని అన్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ డీలర్ షిప్ అనుమతి,సర్టిఫికెట్ ఉన్న విత్తన కంపెనీలు మాత్రమే విత్తనాలు అమ్మే లా చూడాలని అన్నారు.జిల్లాలో ఎన్ని ఎకరాలలో వరి, ఇతర పంటలు సాగు చేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న,సునీల్,రాంరెడ్డి గోపాల్ రెడ్డి, భవాని,జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఈ సెక్షన్ సూపరిటెండెంట్ సాయిగౌడ్, వ్యవసాయ శాఖ పరిపాలన అధికారి ఆశా కుమారి,సూపరిటెండెంట్ శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ చేసేందుకు ఎస్ ఫౌండేషన్ స్థాపన.

నాగారం ఫిబ్రవరి 6 ప్రభాతవార్త




ప్రజాసేవ చేసేందుకు ఎస్ ఫౌండేషన్ స్థాపించినట్లు మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. ఇటీవల నాగారం మండల కేంద్రంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడోత్సవాలు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామస్థాయి క్రీడలలో గెలుపొందిన వారికి బుధవారం రాత్రి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ ఎస్ ఫౌండేషన్ ద్వారా అనేకమంది నిరుపేదలకు సేవ చేయనున్నట్లు ఆయన తెలిపారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేందుకు ఎస్ ఫౌండేషన్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని అన్నారు. రాజకీయాలకతీతంగా కులమతాలకు అతీతంగా సేవ చేయడమే ఎస్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా క్రికెట్ కబడ్డీ వాలీబాల్ పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన వారికి 25 వేల రూపాయల నగదు షీల్డు ద్వితీయ బహుమతి పొందిన వారికి 20 వేల రూపాయల నగదు షీల్డు అందజేశారు.ఈ కార్యక్రమంలో జీడి బిక్షం గుండ గాని అంబయ్య కల్లెట్లపల్లి ఉప్పలయ్య చిప్పలపెల్లి చిరంజీవి కూరం మణి వెంకన్న గుంటకండ్ల మణిమాల దోమల బాలమల్లు చిల్లర చంద్రమోళి చిప్పలపెల్లి సోమయ్య కన్నెబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

:మాడుగులపల్లి, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త

మండలం లోని,కుక్కడం గ్రామ పరిధిలోని చింతలగూడెం కి చెందిన ఆరూరి జానయ్య తండ్రి అయ్యన్న వయసు( 40) సంవత్సరాలు, అతను తన చెల్లెలు ఇంటికి కుక్కడం గ్రామం లో, 4 తారీఖున ఎల్లమ్మ పండుగకు వెళ్లి తాగిన మైకంలో గొడవ చేస్తుండగా ఇదేం పద్ధతి అని తన భార్య అడిగినందుకు మనస్థాపానికి గురై తన ఇంటికి వెళ్లి, 5 తారీఖున బుధవారం రోజు ఉదయం 11 గంటల సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకో బోగా, వెంటనే అతనిని అతని భార్య, కుటుంబ సభ్యులు గమనించి చికిత్స గురించి మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి, అటు నుంచి మెరుగైన వైద్యం కోసం బాలాజీ హాస్పిటల్ మిర్యాలగూడ లో చికిత్స పొందుతూ, ఫిబ్రవరి 06 తారీఖున, గురువారం నాడు ఉదయం తొమ్మిది గంటల సమయంలో అతను చికిత్స పొందుతూ మరణించినట్లు,అతని భార్య జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు, మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

వేములపల్లి,ఫిబ్రవరి 6: ప్రభాతవార్త



:విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని డిఇఒ బి భిక్షపతి అన్నారు. గురువారం మండలం కేంద్రంలోని మోడల్ స్కూల్, హాస్టల్ ను సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులు, హాస్టల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ 10వ తరగతి,ఇంటర్మీడియట్ పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. ఆరుగురు విద్యార్థులకు ఒక టీచర్ ను కేటాయించి ప్రిపరేషన్ చేయాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ,ఆహార విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీరి వెంట ఎంఈఓ భూక్యా లక్ష్మణ్ నాయక్, మోడల్ స్కూల్ సిబ్బంది ఉన్నారు.

## వేములపల్లి ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్ సింగ్

.వేములపల్లి , ఫిబ్రవరి 06 ప్రభాతవార్త.



జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమం లో భాగంగా, వేములపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు.ఇందులో భాగంగా మొదటి రోజు మొత్తం ఆరు టీములు, ఇందులో వేములపల్లి ,శెట్టిపాలెం ,సల్కనూర్ , మొల్కపట్నం,పాములపాడు ,. ఈ పోటీలలో పాల్గొన్న వారికి మొదటి బహుమతి 5000 రూపాయలు, ద్వితీయ బహుమతి 2500,తృతీయా బహుమతి 1500 రూపాయలను అందచేయనున్నారు, ఇందులో గెలుపొందిన వారు జిల్లా స్థాయి లో పాల్గొనాల్సి ఉన్నట్లు తెలిపారు.

## లక్ష్యయసాధనకు పట్టుదలతో చదవాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

విద్యార్థులు శ్రమని ఆయుధంగా భావిస్తే విజయం మీ బానిస అవుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూర్యాపేట పట్టణం లోని తాళ్ళగడ్డ లో గల యస్ సి సంక్షేమ గురుకుల స్కూల్, కాలేజి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని,ఆ లక్ష సాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. పట్టుదలతో చదివితే ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థులకి సూచించారు. అంతకుముందు వసతి గృహం లో కిచెన్ ని,డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ లో ఉన్న కూరగాయలు,పాలు, పప్పు,వంట సామాగ్రి ని పరిశీలించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.తదుపరి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ రోజు భోజనం ఇలాగే ఉంటుందా అని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు కలెక్టర్ ని పలు సందేహాలు అడగగా సమాధానం చెపుతూ విద్యార్థులని ప్రోత్సాహించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ విద్యాసాగర్ వసతి గృహ వార్డెన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పనికి ప్రతిరూపం సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు

చౌటుప్పల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



వైద్య ఆరోగ్యశాఖలో గత 30 ఏళ్ల సుదీర్ఘంగా ఉత్తమ సేవలు అందించిన బడుగు శ్రీరాములు పనికి ప్రతిరూపంగా నిలిచారని పలువురు వక్తలు పేర్కొన్నారు. చౌటుప్పల్ పట్టణానికి చెందిన బడుగు శ్రీరాములు ఇటీవల వైద్య ఆరోగ్య శాఖలో సామాజిక ఆరోగ్య అధికారిగా విరమణ పొందిన సందర్భంగా బుధవారం విజయ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నలపరాజు లింగయ్య, అధ్యక్షులు గట్టు సుధాకర్, ప్రధాన కార్యదర్శి కొంగరి ప్రసాద్‌లు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం అంకిత భావంతో ఆరోగ్య సేవలు అందించిన మహోన్నత వ్యక్తి శ్రీరాములు అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్యంను వారి చెంతకు తీసుకెళ్లి వారి గుండెల్లో సుస్థిర స్థానం పొందిన శ్రీరాములును ఈ ప్రాంత ప్రజలు మరువలేరన్నారు. ఈ సందర్భంగా బడుగు శ్రీరాములు మాట్లాడుతూ ఉన్నతాధికారుల పర్యవేక్షణతో నిమిత్తం లేకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉద్యోగ ధర్మాన్ని పాటించేందుకు నిరంతరం పాటుపడ్డానన్నారు. ప్రతి ఒక్కరు సైతం ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం ఉపాధ్యక్షులు మైలారం రాజు, గంగాపురం సత్యనారాయణ, సభ్యులు నిమ్మల యాదగిరి, కైరంకొండ లక్ష్మణ్, మెగావత్ పరమేష్, గట్టు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాల నివారణ

చౌటుప్పల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త




ముందస్తు జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ కె.యాదయ్య అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని దివీస్ పరిశ్రమలో కంపెనీ ఉద్యోగులకు, సిబ్బందికి రోడ్డు ప్రమాదాల నివారణపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ జనరల్ మేనేజర్ బి.బాలకిషోర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. రోడ్డు దాటే సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బి.జంగయ్య, దివీస్ ఉద్యోగులు కె.శివప్రసాద్, భద్రతా విభాగం అధికారులు కె.ఉమ మహేష్, ఎల్.రంగారావు, దివీస్ ఉద్యోగులు తదితరులున్నారు.

# గంజాయి డ్రగ్స్ కు దూరంగా ఉండాలి వెన్నెల గద్దర్

(ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



సమాజానికి ఆశాదాయకమైనటువంటి విద్యార్థి యువకులు గంజాయి డ్రగ్స్ లాంటి మార్గదర్వ్యాలకు దూరంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్ పిలుపునిచ్చారు తెలంగాణ విద్యార్థి కామ యువజన సమితి సంస్థలు సంయుక్తంగా సూర్యాపేట పబ్లిక్ క్లబ్ లో నిర్వహించిన డ్రగ్స్ ,గంజాయి వ్యతిరేక విద్యార్థి యువజన చైతన్య సదస్సుకు ప్రధాన వక్త గా హాజరైన ఆమె మాట్లాడుతూ నేడు సమాజానికి మాదక ద్రవ్యాలు పెను సవాల్ గా మారాయని యువత విద్యార్థులు తక్షణ ఆనందం కొరకు ఈ బలహీనతలకు లోనై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని ఆమె అన్నారు. సూర్యాపేట ప్రాంతం ఎంతో చైతన్యవంతమైనది ఎన్నో ప్రజాస్వామ్య ఉద్యమాలకు దారులు వేసింది నైజాం నవాబు పై సు ట్టుముట్టు సూర్యపేట అంటూ గిరి గీసిన మరియు అనేక నేరాలకు కూడా పాల్పడుతున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించాల్సిన యువత ఈ మత్తుకు బానిసలవడం సమాజానికి ఒక రుగ్మతగా మారింది. దీనిని అరికట్టడానికి ప్రస్తుత ప్రజా ప్రభుత్వం తీవ్రమైన కృషి చేస్తుంది. విద్యార్థులు, యువత కూడా ఈ కార్యాచరణలో భాగం అయితేనే గంజాయి, డ్రగ్స్ రహిత తెలంగాణ సాధ్యమవుతుంది. మరో అతిథి అతిథి మాసంపల్లి అరుణ్ కుమార్ మాట్లాడుతూ..“ గంజాయి, డ్రగ్స్ వాడకం వలన శారీరక, మానసిక ఆరోగ్యం మీద తీవ్రమైన దుష్పరిమాణాలు పడతాయి. ఈ దుష్పరిమాణాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి. చెడు వ్యసనాల బారిన పడకుండా చదువు మీద, క్రీడల మీద దృష్టి పెట్టాలి. స్వాతంత్ర్య సమరయోధులు, వివిధ రంగాలలో విజయాలు సాధించిన గొప్పవాళ్ల జీవిత చరిత్రలను అధ్యయనం చేయాలి. వీరి జీవితాల నుండి స్ఫూర్తిని పొంది ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని పెట్టుకోవాలి. ఈ లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమ చేయాలి. లక్ష్యాన్ని చేరుకొని చరిత్రలో తమకంటూ ఒక పేజీని రచించుకోవాలి“ అన్నారు. విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్ అధ్యక్షతన జరిగినఈ సదస్సు లోతెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమేష్ శంకర్ యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ ముదిరాజ్ తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బండ నాగరాజు గౌడ్ ,యువజన సమితి జిల్లా అధ్యక్షులు బిక్షం నాయక్, రైతు జనసమితి జిల్లా అధ్యక్షులు కొల్లు కృష్ణారెడ్డి ,జన సమితి జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ గౌడ్, యువజన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగు నాయక్,ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు గోపి సుమన్ నాయక్, యాకోబు రెడ్డి,చమకూరి మహేందర్,బస్వరాజు వినయ్ ,వరుణ్ బోజ్జ భరత్. మల్సూర్ నాయక్ బానోత్ సైదా నాయక్. తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా సూర్యాపేట జిల్లాకు విచ్చేసిన తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్ ను తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జునా ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పూలు బొకె ల తో సన్మానించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా యూనిట్ కళాకారులు కూడా వెన్నెలకు ఘన స్వాగతం పలికారు.

# నాలుగు నెలలుగా బేగంపేట జిపి సిబ్బందికి రాని వేతనాలు

రాజాపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

దేవుడు కరుణించినా పూజారి వరమివ్వనట్టుగా బేగంపేట గ్రామపంచాయతీ సిబ్బంది 4 నెలల వేతనాలు అందలేదు. బేగంపేట గ్రామానికి ప్రత్యేక అధికారినిగా వ్యవసాయ శాఖ ఏవో పద్మజ కొనసాగుతుండగా ఐదు రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల విడుదల కోసం సంబంధిత కార్యదర్శి ఏవో ను కలిసే ప్రయత్నం చేస్తున్నా ఫలితం లేకుండా పోయింది. కార్యదర్శి దేవమని వేతనాల విడుదల కోసం అవసరమైన సంతకాల కై రైతు వేదిక కార్యాలయం వద్దకు వచ్చినప్పటికీ మోక్షం కలగలేదు. గురువారం ఏవో ను పంచాయతీ కార్యదర్శి కలిసినప్పటికీ సంతకాలు పెట్టలేదు.మిగతా గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు రావడం తమకు రాకపోవడం పట్ల బేగంపేట గ్రామపంచాయతీ సిబ్బంది ఇబ్బందులు పడుతూ ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించాలంటూ గ్రామస్తులు కోరుతున్నారు.

# గరిడేపల్లిలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

గరిడేపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన గరిడేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవం విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించి చక్కటి అభినయాన్ని ప్రదర్శించారు. విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి తమ ప్రతిభని చాటుకున్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి పాఠశాల హెడ్మాస్టర్ పీ చత్రు నాయక్, రవీందర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# యువత దేశానికి ఆయుపట్టు

### చెడు మార్గాలవైపు ఆకర్షించకుండా ఉండాలి -డీఎస్పీ శివరాం

### ఎస్పీ ఆదేశాల మేరకు ప్రారంభించిన “యువతేజం”

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

యువత దేశానికే ఆయుపట్టు, నేటి బాలలే రేపటి పౌరులు అన్నచందంగా యువత దేశ భవిష్యత్తును శాసించే ఒక పటిష్ఠమైన మానవ వనరు.కానీ చెడు మార్గాల వైపు ఆకర్షించబడకుండా సన్మార్గంలో నడిచి తల్లిదండ్రులకు,ఊరికి,జిల్లాకు అదేవిధంగా దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు నల్లగొండ జిల్లా డిఎస్పీ శివరాంరెడ్డి.జిల్లా ఎస్పీ శరత్ చంద పవార్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో వివిధ అంశాల వైపు ఆకర్షించే విధంగా చేపడుతున్న కార్యమాలలో భాగంగా గురువారం పట్టణ కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో మండల యువతకు నిర్వహిస్తున్న “యువతేజం“ కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత మంచి మార్గాల్లో నడవాలని క్రీడలతో మానసిక ఆరోగ్యం కలగడంతో పాటు అనేక రోగాలు



మటుమాయం అవుతాయని అన్నారు.పోటీలలో పాల్గొంటున్న కబడ్డీ టీమ్ సభ్యులను అభినందించారు.పోటీల నిర్వాహకులు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని,పోటీలలో పాల్గొనవచ్చని, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి సిఐ నాగరాజు,ఎస్ఐ డి.క్రాంతి కుమార్,మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఏఎస్ఐ ఆంజనేయులు,హోంగార్డు శ్రీనివాస చారి,మండల యువత,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన మాజి వార్డ్ సభ్యులు మంద దశరథ కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆర్థిక సహాయంగా 10000 రూపాయలు అందించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాయం శ్యాంసుందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మాదాస్ చంద్రశేఖర్, కోణం సత్యం ,ముద్దం నవీన్, వేముల సైదులు, మంద గిరి, మంద మహేష్ తదితరులు గురువారం ఆయన నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అండజేశారు.పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు.

# ఆయోడిన్ ఆవశ్యకతపై అవగాహన

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మన నిత్యజీవితంలో ఆయోడిన్ యొక్క ఆవశ్యకత, ప్రాముఖ్యతలను గుర్తించి సమతుల ఆహారంతో ఆరోగ్యాన్ని పరిరోఇంచుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ నిర్వాహకులు.గురువారం మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో “అయోడిన్ ఆవశ్యకత - సమతుల ఆహారం యొక్క ఆవశ్యకత” అనే అంశంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.నర్సింహ్మా, డా॥విజయ్ కుమార్, సంస్థ జిల్లా కోఆర్డినేటర్ సురేశ్ బాబు, మాజి సిహెచ్ఓ శ్రీరాములు, ఉదయ్ కుమార్, ఆరోగ్యసిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం , సిబ్బంది పాల్గొన్నారు.



# నార్కట్‌పల్లిలో డప్పులతో సంబరాలు

నార్కట్‌పల్లి,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



ఎ,బి,సిడి వర్గీకరణ,బిసి కులగణనకు ఆమోదం తెలిపి ప్రజా పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చట్టభద్దత కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ నార్కట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు డప్పులతో స్టెప్పులేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు.బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం అభినందనీయమని, రిజర్వేషన్‌తో పాటు మాదిగలకు ఎ బి సి డి వర్గీకరణ నిర్వహించి ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం అమలు చేసి సత్తాచాటిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పేర్కొన్నారు.సంబరాలలో పాల్గొన్న వారిలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, బండ సాగర్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, జెరిపోతుల భరత్, సట్టు సత్తయ్య, లింగాల రాములు, వేముల నర్సింహ్మా, గడ్డం పశుపతి, శ్రీపతి గణేష్, రమేష్,పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# డప్పు కొడుతూ స్టెప్పులేసిన ఉషన్న

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త


మాదిగల ఎబిసిడి వర్గీకరణకు, బిసి కులగణనకు కాంగ్రెస్ సర్కార్ ఆమోదం తెలపడంతో నార్కట్‌పల్లిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య గౌడ్ బిసిలు, మాదిగలతో కలిసి డప్పులతో స్టెప్పులేస్తూ హల్‌చల్ చేశారు.మంత్రి కోమటిరెడ్డి సహకారంతో మాదిగలకు, బిసిలకు న్యాయం జరిగిందని, కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసి మాట నిలబెట్టుకుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అధ్యక్షుడు ఉషయ్యతో పాటు మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,పట్టణ అధ్యక్షుడు జెపిపోతుల భరత్,డప్పులు చేతబట్టి స్టెప్పులేస్తూ కార్యకర్తలను ఉత్సాహ పరిచారు.

# 8 నుంచి వేణుగోపాల సీతారామచంద్రస్వామి అధ్యయనోత్సవాలు

## - 11 నుంచి 16 వరకు ఫణిగిరి గట్టు వద్ద సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త*





హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 8 నుండి అధ్యయనోత్సవాలు, 11 నుంచి 16వ తేది వరకు వారం రోజులపాటు వార్షిక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా దేవాలయాన్ని రంగు రంగులపలాలతోమామిడి ఆకుల తోరణాలతో సాంప్రదాయసిద్ధంగా అలంకరించి ఉత్సవాలు జరపనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడాది పట్టణ పరిధిలోని ఫణిగిరిగట్టు వద్ద స్వయంవ్యక్తంగా వెలిసి పూజలందుకుంటున్న శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాలు 11 నుంచి 16 వరకు జరపనున్నట్లు ఆయన తెలిపారు. 11వ తేదిన స్వామివారిని గట్టుపైకి తీసుకు రావడం జరుగుతుందని, ధ్వజారోహణం,సంతానార్థులకు గరుడ ముద్దను దంపతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. అదే రాత్రి వేళ విశ్వక్‌సేన ఆరాధన, ఆలయశుద్ధి నిర్వహించనున్నట్లు తెలిపారు. రాత్రివేళ అంకురార్పణ, ధ్వజారోహణం, దేవతాహ్వానం నిర్వహిస్తామన్నారు. 12వ తేదీన రాత్రి 108 దివిటీలతో ఎదుర్కోలు ఉత్సవం నేత్ర పర్వంగా భక్తుల నడుమ జరుగుతాయన్నారు. అలాగే ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రంగస్థల కళాకారులు ఐక్యవేదిక అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శనలు, డ్యాన్స్ బేబి డ్యాన్స్ కార్యక్రమం జరుగుతుంది. రాత్రి 12 గం.లకు స్వామివారు పెద్ద గరుడవాహనంపై అమ్మవారు గజవాహనంపై ఎదుర్కోలు ఉత్సవం పెద్ద ఎత్తున భక్తుల నడుమ నిర్వహించి అనంతరం కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా అర్చక, యాజ్ఞిక స్వాములచే నిర్వహించనున్నారు. 13వ తేదిన సీతారామచంద్రస్వామి అన్నదాన కమిటి ఆధ్వర్యంలో అన్నదానం, గీతాగోవిందం,అన్నమయ్య భజన మండలి వారిచే సాంప్రదాయ భజన కీర్తనల కార్యక్రమం జరుగుతుంది. చక్ర పెరుమాళ్ల పల్లకీలో వేంచేసి గట్టుపై నుంచి నగరానికి వేంచేసి చక్రస్నానం సదస్యం మొదలైన వైదిక కార్యక్రమాలు అర్చకులు నిర్వహిస్తారు. 15వ తేదీన గట్టుపై నుంచి స్వామివారిని నగరానికి మేళతాళాలు, భాజా భజంత్రీలతో తీసుకు వస్తారు. అనంతరం 16వ తేదీన వేణుగోపాలస్వామివారి దేవాలయంలో రైతు మహిళ భక్తులచే నిర్మితమైన అద్దాలమేడలో ఊం జల సేవ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో స్థానాచార్యుల కుటుంబ సభ్యులు,కళాకారులు సాంప్రదాయ కీర్తనలతో అన్నమయ్య, రామదాసు కీర్తనలతో , పాటలతో స్వామివారి పవళింపు సేవ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమాల్లో ఈవో గుజ్జుల కొండా రెడ్డి,స్థానాచార్యులు,అర్చకులు,దేవాలయ అభివృద్ధి సమితి సభ్యులు, సప్తస్వర, అన్నమయ్య,గీతాగోవిందం భజన మండలి భక్తులు, పెద్ద ఎత్తున మహిళ భక్తులు పాల్గొన్నారు.

# యువత గ్రామీణ స్థాయి నుండి జాతీయస్థాయికి ఎదగాలి

## -మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త*





యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించి జాతీయస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా పోలీస్‌శాఖ అధ్వర్యంలో మిషన్ పరివర్తన్-యువతేజం కార్యక్రమంలో భాగంగాస్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ పి.లోకేష్ అద్వర్యంలోనిర్వహించి మండల స్థాయి కబడ్డీ క్రీడా పోటీలను డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజుతో కలిసి అయన ప్రారంభిచారు. ఈ సందర్భంగాసబ్‌కలెక్టర్ నారాయణ్‌అమిత్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, దానిని గుర్తించకుండా సెల్‌ఫోన్ సర్వస్వమంటూ పెడదారిలోపయనిస్తున్న యువను సన్మార్గంలో నడిపించేలా చేయడమే మిషన్ పరివర్తన్ లక్ష్యమన్నారు. డిఎస్‌పి మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు, శారీరక దృఢత్వం, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. క్రీడల్లో గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సిఐ నాగార్జున, ఎస్ఐలు సైదిరెడ్డి, చల్లా శ్రీనివాస్‌యాదవ్, ఎఎస్ఐలు మట్టయ్య, శ్రీనివాస్, బిక్షం, ప్రిన్సిపల్ రేపాల శ్రీనివాస్, హెడ్‌మాస్టర్ ధర్మానాయక్, రాష్ట్రఉత్తమ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణకాంత్‌నాయక్, పిడిలు కట్టెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్,శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, కె.మనోహరి, ఎన్.సావిత్రి, ఎస్‌కె షహీద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ దేవాలయంలో ఘనంగా రథోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త*

చౌటుపన్పల్‌లోని శ్రీశ్రీశ్రీ మార్కండేయ దేవస్థానంలో 39వ వార్షిక బ్రహ్మోత్సవాలు, శ్రీశ్రీశ్రీ భద్రావతీదేవి భావనారుషి స్వామి వారి కల్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం రాత్రి శ్రీశ్రీశ్రీ భద్రావతి దేవి భావనారుషి స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మమాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. వందలాది మంది మహిళా భక్తులు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నుంచి ప్రత్యేక జలాన్ని బిందెల్లో తీసుకెల్లి ఆలయంలో శతఘటాభిషేకం నిర్వహించారు. రాత్రి ప్రత్యేక వాహనంలో ఉత్సవ మూర్తులను ప్రతిష్టింపజేసి పట్టణ పురవీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు గోశిక నర్సింహా-వెంకటలక్ష్మీ, ప్రధాన కార్యదర్శి గోశిక బావనారుషి-దివ్య దంపతులు, మాజీ కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, ఆలయ ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం, ఉపాధ్యక్షులు బడుగు సుజాత నర్సింహా, సహాయ కార్యదర్శి వనం హరిక్రిష్ణ, కోశాధికారి సుంచు రాజు, గోశిక పూర్ణచందర్, రుద్ర యాదగిరి, పాపని రామకృష్ణ, అప్పం జనార్ధన్, నోముల శ్రీలత రఘునాథ్, ధర్మకర్తలు కందగట్ల భిక్షపతి, బడుగు మాణిక్యం, బడుగు లక్ష్మయ్య, చిక్క నర్సింహా, గోశిక అంజయ్య, బడుగు శ్రీరాములు, గోవిక విఠలేశ్వర్, గుర్రం వెంకటేశం, గోశిక స్వామి, బాల్యం వెంకటాచలపతి, గోశిక కరుణాకర్, వనం ధనుంజయ్య, గుర్రం పాండురంగం, బడుగు ప్రకాష్, బడుగు బాలరాజు, గోశిక పురుషోత్తం, గోశిక బాలరాజు, భాస్కర్, వనం భాస్కర్, బాలనర్సింహా, గోశిక వినయ్‌కుమార్, బత్తుల యశ్వంత్, సుధాకర్, రాజు, నర్సింహా, బడుగు సావిత్రి, కోనం వినోద, గోశిక రవి, బడుగు కృష్ణ, గుర్రం నర్సింహా, అంజయ్య, ఆనంద్, ధనుంజయ్య, ప్రభాకర్, నర్సింహా, శ్రీనివాస్, ఆలయ పూజారి గంజి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. ఫిబ్రవరి 06 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

*బీబీనగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:*



బునాది గాని కాలువ ద్వారా రైతులకు నీరు అందించేందుకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సొంత నిధులతో కాలువలో గుర్రపు డెక్క ఆకును తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బునాది గాని కాలువలో గుర్రపు డెక్క ఆకు పెరగడంతో ఆయకట్టు పొలాలకు నీటి ప్రవాహంలో అంతరాయం ఏర్పడడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలతో గుర్రపు డెక్క ఆకు తొలగింపు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చివరి ఎకరం వరకు నీరు అందేలా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే చెప్పారని తెలిపారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు విమర్శలు చేయకుండా మంచి పనులకు సహకరించాలని కోరారు. సత్తిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు పెంటయ్య గౌడ్, నాయకులు బాల్ రాజ్, ఎండి అక్బర్, యూత్ కాంగ్రెస్ నాయకులు వాసుదేవ రెడ్డి, సోమశివ, భాస్కర్ రెడ్డి, తూర్పునూరి రవి, నరేంద్ర చారిపాల్గొన్నారు.

# విద్యార్థులకు అండగా నిల్చిన జిల్లా కలెక్టర్ హన్మంతరావు

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త*



పేదింటి సరస్వతీ పుత్రుడికి కష్టాలల్లో నేనున్నానని అతడిని చేరదీసి బరోసా కల్పించిన జిల్లా కలెక్టర్ హన్మంతరావు తన మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు.మండలంలోని శేరిగూడెంకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన భరత్ చంద్ర తండ్రి చనిపోవడంతో తల్లి అనారోగ్యంతో బారిన పడటంతో తీవ్ర ఇబ్బందులకు గురైతున్న నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన వైనం నారాయణపురంలో చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న భరత్ చంద్రను కలిసి బరోసా కల్పించారు. పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనపర్చాలని విద్యార్థినీ కోరారు. అందుకు సై అంటూ కలెక్టర్‌కు హామీ ఇచ్చారు. తాను పోలీస్ ఆఫీసర్ కావాలని ఉందని, తమ ఇంటికే ఓ జిల్లా కలెక్టర్ రావడం తనకెంతో సంతోషంగా ఉందని, కలెక్టర్ రాక తనలో మరింత ఆత్మస్థైర్యం నిందిందన్నారు. కాగా పేద కుటుంబానికి అండగా నిల్చిన కలెక్టర్ హన్మంతరావును గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.